## బాణసంచా దుకాణాల ఏర్పాటులో

# నిబంధనలు తప్పక పాటించాలి

**సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవి**



**రాజంపేట అర్బన్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**
దీపావళి పండుగ సంధర్భంగా రాజంపేట డివిజన్‌లో ఏర్పాటుచేయనున్న బాణా సంచా దుకాణాలను తప్పక నిబంధనల ప్రకారం ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకోవాలని రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవి ఆదేశించారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయ సభా భవన్‌లో బాణా సంచ దుకాణాల ఏర్పాట్లపై పోలీస్, ఫైర్, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ లైసెన్సుల జారీ నుండి దుకాణాలు ఏర్పాటుచేసే వరకు ఆయా శాఖల అధికారులు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. దుకాణాలు నివాసాలకు దూరంగా ఏర్పాటుచేసేలా స్థలం ఎంపిక చేయాలని ఆదేశించారు. దుకాణాలు ఏర్పాటుచేసే చోట జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా అగ్ని ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి దుకాణం వద్ద ఫైర్ ప్రొటెక్షన్‌కు ముందుగానే అవసరమైన పరికరాలు సమకూర్చుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అర్బన్ సీఐ ఎల్లంరాజు, మున్సిపల్ కమీషనర్ నాగేశ్వర రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 23 అక్టోబర్ 2024


## నేడు జిల్లాలో వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన



**పులివెందుల, అక్టోబరు 22, ప్రభాతవార్త :**
వైకాపా అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం జిల్లాలో పర్యటించనున్నారు. మధ్యాహ్నం 1.00గంట సమయంలో హెలికాప్టర్ ద్వారా బద్వేలుకు చేరుకుంటారు. ఇటీవల ప్రేమోన్మాది చేతిలో మృతిచెందిన దస్తగిరమ్మ ఇంటికి ఆయేన చేరుకుంటారు. అక్కడ కుటుంబ సభ్యులతో కలిసి దస్తగిరమ్మకు నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతారు. మధ్యాహ్నం 2.30గంటల సమయంలో హెలికాప్టర్ ద్వారా పులివెందులకు చేరుకుంటారు. రోడ్డు మార్గాన బయలుదేరి తన నివాసానికి చేరుకుంటారు. రెండు రోజుల పాటు పులివెందులలో ప్రజలు, కార్యకర్తలు, నాయకులకు వైఎస్ జగన్ అందుబాటులో ఉంటారని ఆయన వ్యక్తిగత కార్యదర్శి నాగేశ్వరరెడ్డి తెలిపారు.

# నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు

**:డివిజన్‌లో బ్రహ్మంగారి మఠానికి ప్రత్యేకత : మాముళ్లు తీసుకుని అనుమతులు ఇస్తున్న అధికారులు**

**: ప్రమాదం జరిగినపుడు నిబంధనలు గుర్తుకు వస్తాయి**









**బద్వేలు, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**
దీపావళి పండుగ వచ్చిందంటే దుకాణాల ఏర్పాట్లకు విక్రయదారులు అనుమతుల కోసం పలుశాఖాధికారులకు దరఖాస్తు చేసుకుంటారు. అధికారులు పరిశీలించి మూడు రోజుల పాటు విక్రయదారులకు అనుమతులు ఇవ్వడం ఆనవాయితి. డివిజన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా బ్రహ్మంగారిమఠం మండలంలో అనుమతులు ఇవ్వడం జరుగుతుంది. ప్రతి మండలానికి ఒక ప్రాంతాన్ని ఎన్నుకుని పోలీసులు , రెవెన్యూ, అగ్నిమాపక అధికారులు పరిశీలించాక అక్కడ ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వడం జరుగుతుంది. ఈ అనుమతులకు ఈ శాఖలతోపాటు మరికొన్ని శాఖల అధికారులతో చర్చించాక దుకాణ ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. వీటన్నింటికి విరుద్ధంగా మండలంలో ఎక్కడపడితే అక్కడ దుకాణాలకు అనుమతి ఇవ్వడం జరుగుతుండడంతో ప్రమాదాలు సంభవించినపుడు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో తెలియదు కానీ నష్టం జరిగాకే మనవాళ్లు ఆలోచించడం పరిపాటిగా మారింది. బద్వేలు రెవెన్యూ డివిజన్ పరిధిలో అన్ని మండలాలలో ఒక ప్రాంతాలోనే దుకాణాల ఏర్పాటుకు ప్రతి ఏటా అనుమతులు ఇస్తారు. కానీ బి.మఠం మండలంలో మాత్రం మండలంలో ఒకటి,రెండు దుకాణాలు ఉంటే నందిపల్లె వద్ద పదుల సంఖ్యలో దుకాణాలు ప్రత్యక్షమవుతున్నాయి. మండలానికి 30 కి.మీ.దూరంలో హద్దుల అంచులో అనుమతులు ఇస్తున్నారు. పక్కనే బద్వేలు మండలం ఉండడం బద్వేలుకు 6కి.మీ.దూరంలో నందిపల్లె ఉండడం అక్కడే వారికి అనుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు. దీని వలన దీపావళి పండుగ వారం రోజుల పాటు జనాలు నందిపల్లె వద్ద కిటకిటలాడుతుంటారు. నందిపల్లె వద్ద అనుమతులు ఇవ్వకూడదని తెలిసినా కూడా మాముళ్లు తీసుకుని అక్కడ ఇవ్వడం మండలంలో మాత్రం ఒకటి, రెండు పెట్టుకోవడం పరిపాటిగా మారింది. ఈ అనుమతుల కోసం నిబంధనలకు కూడా పక్కనపెట్టిన కేవలం మాముళ్లు తీసుకుని పరిపాటిగా మారింది. ఇదిలా ఉంటే ఒక్కసారి ఒక ప్రాంతంలో దుకాణాల అనుమతుల కోసం ఒక ప్రాంతంలో ఇచ్చాక దానికి ఇన్ని కిలోమీటర్ల వరకు అనుమతులు ఇవ్వకూడదని నిబంధనలు ఉనప్పటికీ అగ్నిమాపక, రెవెన్యూ, పోలీసులు వాటికి వ్యతిరేకంగా ఇవ్వడం జరుగుతుంది. ఇలా ఇవ్వడం పట్ల అనుకోని ప్రమాదం సంభవిస్తే అగ్నిమాపక దళాలు ఎక్కడికి వెళతాయి అనేది ప్రశ్నార్థకంగా మారింది. అందుకే నిబంధనలకు లోబడి దుకాణాలకు అనుమతి ఇవ్వాలి తప్ప దరఖాస్తు చేసుకున్నా మాముళ్లు ఇచ్చారని వెనుకా, ముందు చూడకుండా ఎక్కడపడితే అక్కడ అనుమతులు ఇవ్వడం పై ప్రజలు మండిపడుతున్నారు. మాముళ్లు అనేది యదావిధిగా దుకాణ యజమానులు ఇవ్వడం పట్ల అధికారులు కూడా వాటికి తలొగ్గి అనుమతులు ఇస్తున్నారు తప్ప నిబంధనల ప్రకారం ఇస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని ప్రమాదాలు జరిగినా అరికట్టేందుకు తగు చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. ప్రతి ఏటా లక్షల రూపాయల టపాసులు విక్రయిస్తుం టారు. మూడు రోజులు విక్రయించే ఈ టపాసులు వెంటనే కాల్చివేయాలి, వాటిని నిల్వచేయడం సరికాదు. కానీ ఇప్పటికే బ్రహ్మంగారిమఠం మండలం, నందిపల్లె కోట్ల రూపాయల టపాసులు తెచ్చి నిల్వ ఉంచినట్లు సమాచారం. ఈ అనుకోని పరిణామాల దృష్ట్యా ప్రమాదాలు సంభవిస్తే ఊహించని సంఘటన చోటు చేసుకుంటుంది. ఇప్పటికైనా అధికారులు నిబంధనల ప్రకారం టపాసుల దుకాణాలకు అనుమతులు ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.



## దస్తగిరమ్మ కుటుంబానికి ప్రభుత్వం తరపున

# రూ.5లక్షల ఆర్థిక సహాయం



ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరిస్తున్న రితేష్‌రెడ్డి

**బద్వేలు, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**
బద్వేలు పట్టణంలో సంచలనం రేపిన దస్తగిరమ్మ మరణం పట్ల ప్రభుత్వం స్పందించింది. దస్తగిరమ్మ కుటుంబానికి రూ.5లక్షల ఆర్థిక సహాయం అందజేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించినట్లు టీడీపీ నాయకులు రితేష్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం కలెక్టర్ చేతుల మీదుగా ఆ కుటుంబానికి రూ.5లక్షల చెక్కును ప్రభుత్వం తరపున అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త అయిన రితేష్‌రెడ్డిఇప్పటికే బాధిత కుటుంబానికి లక్ష రూపాయలు అందించిన విషయం తెలిసిందే. మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బీజేపీ నాయకులు బొజ్జా రోశన్నలు దస్తగిరమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ప్రకటించారు.అలాగే కుటుంబంలో ఉన్న మృతురాలి తమ్ముడికి ఎన్‌టీఆర్ మోడల్ స్కూల్‌లో ఉచితంగా విద్యాబోధనలు ఇచ్చేందుకు అంగీకరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించడం అభినందనీయమని రితేష్‌రెడ్డి అన్నారు.

## పౌరులకు వేగవంతంగా సేవలు అందించి

# రెవెన్యూ శాఖ ప్రతిష్ట పెంచాలి

- పీజీఆర్ఎస్ దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలి
- వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఉద్యోగి పనితీరు మెరుగుపరచుకోవాలి
- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి




**రాయచోటి, అక్టోబరు 22, ప్రభాతవార్త:**
ప్రభుత్వ యంత్రాంగంలో అత్యంత కీలకమైనది. రెవెన్యూ శాఖ పౌరులకు వేగవంతంగా సేవలు అందించి శాఖ యొక్క ప్రతిష్టను పెంచేందుకు ప్రతి అధికారి, సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్ నందలి మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రాయచోటి డివిజన్ రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా సీఎం భూ పరిపాలన శాఖ కార్యాలయాలు, పీజీఆర్ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు, వాటి పరిష్కారం, డివిజన్‌లో ఫ్రీ హోల్డ్ రిజిస్ట్రేషన్స్ పరిశీలన, హైకోరున్ట, ఆర్టీఐ, జాతీయ మానవ హక్కుల కమిషన్ కేసులు తదితర వాటిని అమలు, ఓటరు జాబితా సవరణపై జిల్లా కలెక్టర్ సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జేసీ ఆదర్శ రాజేంద్రన్, డీఆర్ఓ సత్యనారాయణరావు, ఆర్డీవో రంగస్వామి, ఎస్‌డీసీ రామసుబ్బయ్య, జిల్లా సర్వే శాఖ ఏడీ భరత కుమార్, రాయచోటి డివిజన్ తహసీల్దార్లు, డీటీలు, కలెక్టరేట్ ఏవో నాగభూషణం, సెక్షన్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబును కలసిన బత్యాల

**రాజంపేట,అక్టోబర్ 22,ప్రభాతవవార్త :**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి బత్యాల చంగల్ రాయుడు మంగళవారం రాజదానిలో కలిశారు. ఈ సందర్భంగా రాజంపేట, రైల్వే కోడూరుకు సంబంధించిన ప్రజా సమస్యల పట్ల ఆయన ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేసి వివరించారు. 1980 నుంచి టిటిడి అటవీ శాఖలో పని చేసే కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. అదేవిధంగా రాజంపేట, కోడూరు ప్రాంతాల్లో అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. అనంతరం దేవాదయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో కలిశారు. ఈ సందర్భంగా రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గాల్లో దేవాదయ శాఖ భూములు ఆక్రమణకు గురయ్యాయన్నారు. అనేక పురాతన దేవాలయాలు దూప, దీప నైవేద్యాలకు ఓకూడా నోచుకోలేదని తెలిపారు. ఆక్రమణకు గురైన దేవాదయా భూములను కాపాడి ఆలయాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు.

## పల్లె పండగ వారోత్సవాలలో మంజూరైన ప్రతి పని

# వంద శాతం గ్రౌండింగ్ కావాలి

**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**రాయచోటి, అక్టోబరు 22, ప్రభాతవార్త:**
పల్లె పండగ వారోత్సవాలలో మంజూరైన ప్రతి పనిని యుద్ధ ప్రాతిపదికన వంద శాతం గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్ నుంచి ఎంపీడీవోలు, ఈవో పీఆర్డీలు, పీఆర్ ఇంజినీర్లు, ఉపాధి హామీ ఏపీవోలు, పంచాయతీ సెక్రటరీలు తదితరులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పల్లె పండగ వారోత్సవాల్లో భాగంగా 722 అంతర్గత సీసీ రోడ్లకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒక సారి శుభ్రపరిచి తప్పనిసరిగా నిర్దేశిత మోతాదులో క్లోరినేషన్ చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పీఆర్ ఎస్ఈ దయాకర్‌రెడ్డి, డ్వామా పీడీ వెంకటరత్నం, డీపీవో బాలకృష్ణారెడ్డి, జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి లక్ష్మీపతి, ఎంపీడీవోలు, పీఆర్, ఆర్డబ్ల్యూఎస్, హౌసింగ్ ఇంజినీర్లు, ఈవోపీఆర్డీలు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# మట్కా బీటర్ అరెస్ట్

**ముద్దనూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**
ముద్దనూరు టౌన్‌లోని బాలికల హైస్కూల్ దగ్గర మంగళవారం నాడు మట్కా ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఎస్ఐ మైనుద్దీన్ వెళ్లి చెన్నారెడ్డి పల్లె గ్రామానికి చెందిన వారిని ఇరువురిని అదుపులోకి తీసుకొని మట్కా స్లిప్పులను, బాల్ పెన్ను, 4530 నగదును స్వాధీనం చేసుకున్నారు. వారి ఇరువురిపైన కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మండలంలో ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలైన మట్కా, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వైసిపి నుంచి జనసేనకు వలసలు

**రాజంపేట,అక్టోబర్ 22,ప్రభాతవవార్త :**



వైసిపి పార్టీ నుంచి జనసేన పార్టీలోనికి వలసలు ప్రారంభమయ్యాయి. రాజంపేట నియోజకవర్గంలోని ఊటుకూరు గ్రామ పంచాయితీలో సర్పంచ్ పల్లెపాగు ఈశ్వరయ్య, వైసిపి నాయకులు కొమ్మినేని సుబ్బరాయుడుతో పాటు పంచాయితీలోని సుమారు 50 కుటుంబాల వారు రాజంపేట జనసేన పార్టీ పార్లవమెంట్ అధ్యక్షుడు ఎల్లటూరి శ్రీనివాసరాజు ఆద్వర్యంలో పార్టీలో చేరారు. వీరిని శ్రీనివాసరాజు జనసేన కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాజకీయాలోనికి రాకమునుపే పవన్ కళ్యాణ్ అంటే అభిమానంగా ఉండేవారమన్నారు. ఆయన సినిమాలలలో చూపడవమే కాకుండా నేరుగా ప్రజల మద్యకు వచ్చి ప్రజల చేత ఎన్నుకోబడి ఏపీ రాష్ట్రానికి డిప్యూటీ సీయంగా, పంచాయితీ రాజ్ శాఖా మంత్రిగా బాధ్యతలు చేపట్టారన్నారు. పార్టీ వచ్చి నాలుగు నెలలు కాకముందే పంచాయితీల పై ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు కేటాయించి అభివృద్ధికి తోడ్పతున్నారన్నారు. ఆయన ఆశయాల సాధనల వల్లే నేడు ఊటుకూరు పంచాయితీని అభివృద్ధి పథం వైపు నడిపిస్తూ ఆశక్తులై 50 కుటుంబాల వారు ఒకేసారి జనసేన పార్టీలలో చేరి పార్టీ తీర్థం పుచ్చుకున్నారని శ్రీనివాసరాజు తెలిపారు.

# చిట్వేలిలో కుక్కలు, కోతుల స్వైర విహారం

**- బెంబేలెత్తుతున్న ప్రజానీకం**



**చిట్వేలి, అక్టోబరు 22, ప్రభాతవార్త:**
చిట్వేలి గ్రామంలో వీధి కుక్కలు, కోతుల గుంపులు స్వైర విహారంతో గ్రామస్థులు బెంబేలెత్తుతున్నారు. ఒంటరిగా వృద్ధులు, మహిళలు, చిన్నారులు రహదారి వవెంట వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. ద్విచక్ర వాహనదారులకు ప్రధాన వీధుల్లో ప్రయాణం పెద్ద సవాలుగా మారింది. కుక్కలను తప్పించబోయి ప్రమాదాలకు గురవుతున్నారు. హోటల్లు, చికెన్ షాపుల వద్ద కుక్కల హడావిడి అంతా ఇంతా కాదు. అవి చేసే రోతతో వ్యాపార నివాసకులకు ప్రతినిత్యం ఇబ్బందిగా మారింది. కుక్క కాటును నిర్లక్ష్యం చేస్తే ప్రాణానికే ముప్పు ఉందని వైద్యులు చెబుతున్నారు. ఇప్పటికే పలుమార్లు ఈ సమస్యను అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లినా చర్యలు లేవని ప్రజలు వాపోతున్నారు. గ్రామ పంచాయతీ వారు, జిల్లా యంత్రాంగం కోతులను, కుక్కలనుపట్టించడంలో ప్రత్యేక చొరవ తీసుకొని జనావాసాలకు దూరంగా ఉన్న ప్రాంతాలకు తరలించాలని గ్రామ ప్రజలు మూకుమ్మడిగా కోరుతున్నారు.



# మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి

**దువ్వూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**
వ్యవసాయ రంగంలో రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సంగటిదిమ్మాయిపల్లె, మీర్జఖాన్ పల్లె గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా రైతులతో మాట్లాడుతూ వరి సాగులో పాటించవలసిన ఎరువుల యాజమాన్యం,చీడపురుగుల నివారణ, వేరుశణగ పంటలో జిప్సం వాడకం తదితర వాటిని గురించి వివరించారు. ప్రస్తుతం వాతావరణం చల్లగా ఉన్నందున వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి అమీర్, వీఏఓ సుష్మిత, రైతులు పాల్గొన్నారు.




# నేడు మాజీ ముఖ్యమంత్రి రాకకై హెలిప్యాడ్ స్థల పరిశీలన

**గోపవరం, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**



బద్వేలు పట్టణంలో బాలిక దస్తగిరమ్మపై ప్రేమోన్మాది విఘ్నేష్ దాడి చేసి హత్య చేసిన విషయం విధితమే. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన ఈ ఘటనపై బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు బుధవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి బద్వేలుకు రానున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ మేరకు గోపవరం మండల పీపీకుంట వద్ద హెలిప్యాడ్ స్థలాన్ని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యేల సుధ, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, మాజీ కుడా చైర్మన్ గురుమోహన్‌లతో పాటు పలువురు వైసీపీ నాయకులు, పోలీసు సిబ్బందితో కలిసి పరిశీలించారు.

## ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి



రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**మదనపల్లె, అక్టోబర్ 22 ప్రభాతవార్త :**

ప్రకృతి వ్యవసాయంతో అధిగ దిగుబడులు సాధించవచ్చునని అన్నమయ్య జిల్లా వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ చంద్రానాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కురబలకోట ఆర్ఎస్‌కె వద్ద ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల తక్కువ పెట్టుబడి, ఎక్కువ దిగుబడులు సాధించి రైతులు ఆర్థికాభివృద్ధి చెందవచ్చునని ఆయన తెలిపారు. ద్రవ బీజాంబృతం, కషాయాలు గురించి రైతులకు వివరించారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయడం అలవర్చుకోవాలని, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ రాధ, అసిస్టెంట్ స్వాతి, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆలోచనలు ఆవిష్కరణకు నాంధి కావాలి

**మదనపల్లె, అక్టోబర్ 22 ప్రభాతవార్త :**



సదస్సులో ప్రసంగిస్తున్న దృశ్యం

విద్యార్థుల ఆలోచనలు ఆవిష్కరణలకు నాంధి కావాలని ముఖ్య అతిధి ఉత్తమ్ చౌదరివల్లెరు అన్నారు. మిట్స్ ఇంజనీరింగ్‌కళాశాలలో మంగళవారం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఆలోచనా అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నో ఆలోచనలు పుట్టుకొస్తాయని ఆ ఆలోచనల్లో వాస్తవికతకు ఎలా తీసుకెళ్ళాలో ముందుగా తెలుసుకోవాలని అన్నారు. తమ ఆలోచనలు లక్ష్య సాధన కోసం కృషిచేస్తే మంచి ఆవిష్కరణలు రూపొందించవచ్చునని తెలిపారు. తమ ఆలోచనలను, పరిశ్రమలను మార్చడమే కాకుండా సమాజంపై శాశ్విత ప్రమదాన్నిచూపే విజయవంతమైన వెంచర్లుగా కూడా మార్చగలవన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామనాథం, విభాగాదిపతులు సుమన్ యాదవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## 24న మదనపల్లెలో జిల్లా చౌకదుకాణ డీలర్ల సమావేశం

**మదనపల్లె, అక్టోబర్ 22 ప్రభాతవార్త :**

మదనపల్లెలో ఈనెల 24న గురువారం జిల్లాలోని చౌకదుకాణ డీలర్ల సమావేశం జేసిఎం కమ్యూనిటిహాలు (మిషన్‌కాంపౌండ్) నిర్వహిస్తామని మదనపల్లె డివిజన్ అన్నమయ్యజిల్లా డీలర్స్ అసోసియేషన్ కన్వీనర్ బి.గోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశం ఉదయం 10గంటలకు జరుగుతుందని జిల్లాలోని డీలర్లు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నేటి నుండి రెవెన్యూ గ్రామసభలు

**ములకలచెరువు, అక్టోబర్ 22 ప్రభాతవార్త :**

మొలకలచెరువు మండలంలో నేటినుంచి రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ ప్రదీప్‌కుమార్ తెలిపారు. మండలంలో రీసర్వేన పూర్తి అయిన రెవెన్యూ పంచాయితీల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూసర్వేలో సమస్యలు ఉన్న రైతులకు రెవెన్యూ అధికారుల బృందం సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. 23న దేవరపల్లి, 25న నడిగడ్డ తిమ్మనపల్లె, 28న చెన్నెయ్యగారిపల్లె, నవంబర్ 2, 5, 6తేదీల్లో వేపూరికోట, 8న నాయనీచెరువుపల్లి, 15, 16న ములకలచెరువు రెవెన్యూ గ్రామాల్లోగ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ గ్రామ సభల్లో రైతులు పాల్గొని సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు.

## పోలీస్‌స్టేషన్‌లో దసరా

**మదనపల్లె, అక్టోబర్ 22 ప్రభాతవార్త :**



దసరా నిర్వహిస్తున్న దృశ్యం

నిమ్మనపల్లె మండలంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఎస్ఐ తిప్పేస్వామి ఆధ్వర్యంలో దసరా పండుగను జరుపుకొన్నారు. పోలీస్ స్టేషన్‌ను ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో అలంకరించి ఆయుదపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిప్పేస్వామి, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## మతిచెందిన వారికి రూ.20వేలు ఆర్థిక సాయం



మతుల బంధువులకు ఆర్థిక సాయం అందజేస్తున్న తెదేపా నాయకులు

**పీలేరు, అక్టోబరు 22 ప్రభాతవార్తః**

నియోజకవర్గంలోని కలకడ మ ండలంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మొత్తం నలుగురు మతిచెందిన విషయం తెలిసిందే, పీలేరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ దిల్షాద్ అనే మహిళ మతిచెందడంతో ఈ ప్రమాదంలో మొత్తం 5 మంది మతిచెందారు. మతదేహాలను పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మంగళవారం ఉదయం మతుల బంధువులు ఆత్మీయులు, స్నేహితులు ఆసుపత్రి వద్దకు చేరుకుని శవగారంలో విగత జీవులుగా పడి ఉన్న బంధువులును చూసి విలపించారు. వీరి రోదనలు చూపరులను సైతం కంటతడిపెట్టించాయి. నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి మతి చెందిన ఒక్కొక్కరికి రూ.20వేలు తక్షణ ఆర్థికసాయాన్ని పీఏ సత్యనారాయణ, కలికిరి, పీలేరు మండల తెదేపా నాయకులు అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు.

## 14వ సర్వసభ్య సమావేశం

**జమ్మలమడుగు, అక్టోబరు 22, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు ఎల్ఐసీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కమిటీ 14వ సర్వసభ్య సమావేశం జమ్మలమడుగు పట్టణంలోని పతంగి మహర్షిత ఫంక్షన్ మాలులో జరిగింది. ఈ సమావేశానికి ఆల్ ఇండియా లియాఫీ ప్రెసిడెంట్ జంపాల కృష్ణారెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ జయభారత్‌రెడ్డి, లియాఫీ మెంబర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జమ్మలమడుగు ప్రెసిడెంట్ శివరామిరెడ్డి, సెక్రటరీ గురుశేఖర్, ట్రెజరర్ గోపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జమ్మలమడుగు ఎల్ఐసీ బ్రాంచ్ నూతన ప్రెసిడెంట్ గురుశేఖర్, సెక్రటరీగా శేఖర్ యాదవ్, ట్రెజరర్‌గా జింకా శేఖర్, ప్లానింగ్ కమిటీ ఛైర్మన్ గంగనబోయిన రాధాకృష్ణ, వైస్ ప్రెసిడెంట్స్ నందీశ్వరయ్య, కుసునూరు రవి కమిటీ సభ్యులుగా గౌరీ, గురు లక్ష్మీదేవి, హరితలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జమ్మలమడుగు ఎల్ఐసీ ఏజెంట్లు పాల్గొన్నారు.



## సభ్యత్వ నమోదులో అగ్రస్థానానికి కృషి



**రైల్వేకోడూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**

రైల్వేకోడూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుకు అత్యధిక ప్రాధాన్యత కల్పించి అగ్రస్థానాన్ని సాధించేంతవరకు కృషి చేస్తానని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటుగా ప్రయత్నం ఉండేటట్లు చేస్తామని ఆయన అన్నారు. ఐదు మండలాల్లో సభ్యత్వ నమోదు అగ్ర తాంబూలం గా కృషి చేసి అధిష్టానం దృష్టికి రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా సభ్యత్వ నమోదులో కీలక పాత్ర వహించే విధంగా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు. గతంలో టిడిపి కంచుకోటుగా ఉన్న రైల్వేకోడూరు ను పూర్వ వైభవానికి తెచ్చేంత వరకు విశ్రమించేది లేదని ఆయన అన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలలో అత్యధిక శాతం టిడిపి సభ్యత్వ నమోదుకు త్వరలోనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి పంచాయతీలో టిడిపి కేడర్ ను విపరీతంగా పెంచి అధిష్టానం వద్దకు చేర్చునున్నట్లు ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో టిడిపి కేడర్ కు గట్టి పట్టు ఉందని అదే కోవలో క్యాడర్ కూడా బలంగా ఉందని సభ్యత్వాన్ని విజయవంతంగా పూర్తి చేసి తనకంటూ ఒక ప్రత్యేకతను నిరూపించుకోనున్నట్లు ఆయన అన్నారు. గత ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి ఆదర్శవంత నియోజకవర్గంగా రైల్వేకోడూరును మార్చనున్నట్లు తెలిపారు. ఐదు మండలాలలో దళిత బడుగు బలహీన వర్గాల మైనార్టీల అభ్యున్నతికి పాటుపడి వారి ద్వారా భారీ టిడిపి సభ్యత్వ నమోదుకు కృషి చేసి ముఖ్యమంత్రికి అప్పజెప్పనున్నట్లు ఆయన అన్నారు. అదే విధంగా నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లి ముఖ్యమంత్రి కి విధేయుడిగా పనిచేస్తానని ఆయన తెలియజేశారు.

## ఉచిత బస్సు ప్రయాణం హామీని అమలు చేయాలి



**వేంపల్లె, అక్టోబరు 22, ప్రభాతవార్త ః**

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి, పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి మూలం ధ్రువకుమార్‌రెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వేంపల్లె ఆర్టీసీ బస్టాండు వద్ద కాంగ్రెస్ నాయకులు పోస్టుకార్డు ఉద్యమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి మహిళలో ఓట్లతో అధికారంలోకి వచ్చిందన్నారు. మహిళల ఓట్ల కోసం ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు సరఫరా, మహాలక్ష్మి పథకం కింద 19 నుండి 59ఏళ్ల వయసున్న ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఆర్థికసాయం హామీలిచ్చిందన్నారు. వీటిని అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా మహిళలుకు ఉచిత బస్సు ప్రయాణం హామీని, మిగతా హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల అసెంబ్లీ నాయకులు శ్యామలమ్మ, డాక్టర్ సుబ్రహ్మణ్యం, అమర్‌నాథ్‌రెడ్డి, మాబు, సాదక్‌బి, ఉత్తన్న, లక్ష్మిరెడ్డి, గురజాల అమర్‌నాథ్‌రెడ్డి, వినయ్, అఫ్రూన్, సాయి, ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.


## వేంపల్లె ప్రజలకు అందని ఆధార్‌సేవలు



**వేంపల్లె, అక్టోబరు 22, ప్రభాతవార్త ః**

వేంపల్లె పట్టణంలో అధికారుల నిర్లక్ష్యం కారనంగా ఆధార్ సేవలు అందడం లేదని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు వేంపల్లె ఎంపీడీవో కుళ్లాయమ్మకు మంగళవారం బీజేపీ నేతలతో కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆధార్ తప్పనిసరి అన్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొంతకాలం నుండి ఆధార్ సేవలు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆధార్‌లో మార్పులు, చేర్పుల కొరకు పులివెందుల, కడప ప్రాంతాలకు వెళ్తున్నారన్నారు. గతంలో రెండు ఆధార్ సెంటర్లు ఉండేవన్నారు. వాటిలో సేవలు అందకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున అధికారులు స్పందించి ఆధార్‌సేవలు అందుబాటులోకి తేవాలని ఎంపీడీవోను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతు సుమన్‌కుమార్, ఈశ్వర్‌రెడ్డి, సురేష్, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## సర్వోన్నత న్యాయస్థానం ఉత్తర్వులను అమలు చేయాలి



**వేంపల్లె, అక్టోబరు 22, ప్రభాతవార్త ః**

కాంట్రాక్టు గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ తరపున 2018లో జాయిన్ అయిన కాంట్రాక్టు గెస్ట్ ఫ్యాకల్టీకి సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఇంటీరియన్ ఆర్డర్ ను అమలు చేయాలని వీసీ విజయ్‌కుమార్, డైరెక్టరు కుమారస్వామి గుప్తాలను గెస్ట్ ఫ్యాకల్టీ వినతిపత్రం సమర్పించారు. సమాన పనికి సమాన వేతనం ఇప్పించాలని కోరారు. సాధ్యమైనంత త్వరలో పరిష్కారం చూపాలన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా ఆర్ఎంపీల వైద్యం

**జమ్మలమడుగు, అక్టోబరు 22, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు ప్రాంతంలో అలాగే చుట్టుపక్కల గ్రామాల్లో విచ్చలవిడిగా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఆర్ఎంపీ క్లినిక్‌లు విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తున్నట్లు ఆ క్లినిక్‌లను వెంటనే సీజ్ చేయాలని జమ్మలమడుగు సీఐటీయూ కార్యదర్శి దాసరి విజయ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వయసుతో నిమిత్తం లేకుండా 80 సంవత్సరాలు పైబడి వృద్ధులకు చికిత్స చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. పట్టణంలోని ఆర్ఎంపీ క్లినిక్‌లు మెయిన్ సెంటర్‌లో పెట్టిన రహదారులు పక్కనబెట్టి అధికారులకు కనిపించవా అన్నారు. కొన్ని క్లినిక్‌లలో వేసిన ఇంజక్షన్లు వికటించి కాల్లు, చేతులు ఇన్‌ఫెక్షన్ కావడం తద్వారా ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఇకనైనా అధికారులు స్పందించి రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులపైన అవగాహన కల్పించాలని తెలిపారు. చట్ట విరుద్ధంగా వైద్యం చేస్తున్న ఆర్ఎంపీలపైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దస్తగిరి, భీమ, సూర్యనారాయణ పాల్గొన్నారు.

## హాస్టల్ విధ్యార్థులకు వైద్య పరీక్షలు

**దువ్వూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**

స్థానిక పుల్లారెడ్డి పేటలోని ఎస్సీ హాస్టల్‌లో చదువుకుంటున్న విద్యార్థులకు మంగళవారం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వికసిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సంధర్భంగా వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. హాస్టల్ విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సువర్ణ, శ్రావణీ, హరిత, మల్లేశ్వరి, రాజగోపాల్‌లు పాల్గొన్నారు.



## చెరువులో పడి వ్యక్తి మృతి

**దువ్వూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని నీలాపురం చెరువులో మంగళవారం ప్రమాదవశాత్తు వనిపెంట నరసింహుడు(36) అనే వ్యక్తి చెరువులో పడి మరణించాడు. వివరాలు ఇలా ఉన్నాయి. నీలాపురం గ్రామనికి చెందిన నరసింహుడు అదే గ్రామానికి చెందిన శ్రీరాములు అనే వ్యక్తితో 21వ తేది దువ్వూరు తదితర ప్రాంతాలకు వెళ్లి తిరిగి వస్తుండగా ఇరువురు మద్యం సేవించారు. గ్రామ సమీపంలోని హైస్కూల్ వద్దకు మోటార్ సైకిల్‌పై రాగా నరసింహుడుడ అనే వ్యక్తి తాను చెరువు వద్దకు వెల్లి స్నానం చేసి వస్తానని తనని వెళ్లమని చెప్పాడు. దీంతో శ్రీరాములు ఇంటికివెళ్లగా నరసింహుడు చెరువు వద్దకు వెల్లి ప్రమాదశాత్తు చెరువులో పడిపోయాడు. దీంతో దువ్వూరు ఎస్ఐ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లను రప్పించి మంగళవారం నరసింహుడు మృతదేహాన్ని వెళికితీశారు. భార్య నాగరమణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునన్నట్లు ఎస్ఐ తెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## సంప్రదాయ స్వీట్లతో నోళ్లు తీపి చేస్తూ..



**తినే పదార్థాల నుంచి తాగే పానీయాల దాకా.. ప్రస్తుతం మార్కెట్లో అన్నీ కల్తీ అవుతున్నాయి. ఎక్కువ రోజులు నిల్వ ఉండేందుకు వీటిలో ప్రిజర్వేటివ్స్ కలపడం, కంటికి ఇంపుగా కనిపించేందుకు వీటి తయారీలో ఆర్టిఫిషియల్ రంగులు వాడ డం.. ఎక్కడ చూసినా ఇలాంటి పాశ్చాత్య పద్ధతులే దర్శన మిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో భారతీయ ఆహార సంప్ర దాయాలకు విలువ నిస్తున్నారు బెంగళూరుకు చెందిన శ్వేతా రాజశేఖర్. కనుమరుగవుతోన్న ప్రాచీన పాకశాస్త్ర పద్ధతుల్ని వెలికి తీసి.. ఆ సూత్రాలతో ఆరోగ్యకరమైన మిఠాయిల్ని తయారు చేస్తున్నారామె. పాశ్చాత్య పోకడలు రాజ్యమేలుతున్న తరుణం లోనూ సంప్రదాయ స్వీట్లతో భారతీయుల నోళ్లు తీపి చేస్తూ.. నాటి మదురిమల్ని అందిస్తున్నారు శ్వేత. మరి ఆమె సక్సెస్ గురించి తెలుసుకుందాం..**

**వ్యాపారమంటే ఇష్టం !....** నాకు ముందు నుంచీ వ్యాపారంలో స్థిరపడాలని కోరిక! పెళ్లయ్యాక ఇది మరింత బలపడింది. ఎందుకంటే నా భర్త విశ్వనాథ్ కూడా వ్యాపారవేత్తే! ప్రస్తుతం ఆయన ఇళ్ల నిర్మాణం, వ్యవసాయానినకి సంబంధించిన వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. మాకు అబ్బాయి పుట్టేదాకా ఉద్యోగంలో కొనసాగిన నేను.. ఆపై జాబ్ వదిలేసి కొన్నాళ్లు ఇంటికే పరిమితమయ్యా. నా కొడుకు కాస్త పెద్దయ్యాక మావారి వ్యాపారంలో చేరాను. ఈ క్రమంలో వ్యవసాయ రంగానికి సంబంధించిన విషయాలు, వ్యాపార మెలకువలు నేర్చుకున్నా. నేనే సొంతంగా వ్యాపారం ప్రారంభించాలన్న ఆలోచనకు వచ్చా. అది కూడా కనుమరుగవుతోన్న మన దేశ సంస్కృతీ సంప్రదాయాల్ని ప్రతిబింబించేలా ఉండాలనుకున్నా. అయితే ముందు నుంచీ నేను ఫుడ్ లవర్‌ని. అందులోనూ స్వీట్స్‌ని బాగా ఇష్టంగా తింటాను. 2020లో ఇండియా స్వీట్ హౌజ్ పేరుతో వ్యాపారం ప్రారంభించేలా చేసింది. అంటారు శ్వేత.

**అందుకే.. మా స్వీట్లు ప్రత్యేకం.....** సాధారణంగా స్వీట్ల తయారీలో పాలు, వెన్న, నెయ్యి.. వంటి పదార్థాల్ని ఎక్కువగా వాడుతుంటారు. అయితే వీటిలోనూ మార్కెట్లో ఎక్కువగా కల్తీ ఉత్పత్తులే దొరుకుతున్నాయని గ్రహించిన శ్వేత.. అక్కడి నీలమంగళ అనే ప్రాంతంలో కర్మ ఫార్మ్స్ పేరుతో 20 ఎకరాల్లో ఓ వ్యవసాయ క్షేత్రాన్ని నడుపు తున్నారు. వివిధ రకాల మొక్కలు, చెట్లతో అలరాలే ఈ తోటలో పశుపోషణను ప్రధానంగా నిర్వహిస్తున్నారామె. మా ఫామ్‌లో దాదాపు 150 ఆవులున్నాయి. వీటి నుంచి తీసిన చిక్కటి పాలు. ఈ పాలతో తయారుచేసిన వెన్న, నెయ్యి.. వంటి స్వచ్ఛమైన పదార్థాల్ని మా స్వీట్ల తీయారీలో వాడుతున్నాం. అలాగే ఎక్కడా ప్రిజర్వేటివ్స్, ఆర్టిఫిషియల్ కలర్స్ ఉపయోగించకుండా.. సహజసిద్ధంగా, ప్రాచీన పాకశాస్త్ర పద్ధతుల్లో వీటిని తయారు చేస్తున్నాం. అలాగే ఈ మిఠాయిల తయారీలో చక్కెరకు బదులు బెల్లాన్ని ఉపయోగిస్తున్నాం. ప్రస్తుతం మా వద్ద అంజీర్ బర్ఫీ, కాజూ బర్ఫీ, కాజూ కత్లి, డ్రైఫ్రూట్ లడ్డూ, కొబ్బరి బర్ఫీ, పదుల సంఖ్యలో బెంగాలీ స్వీట్లు, ఆయా రాష్ట్రలకు సంబంధించిన ప్రత్యేకమైన స్వీట్లు తయారుచేస్తున్నాం. అలగే స్నాక్స్, పానీయాలు, చాట్స్.. వంటివీ మా వద్ద దొరుకుతాయి. ఇక ఆయా కాలాల్లో దొరికే పండ్లతో నోరూరించే మిఠాయిలు, పానీయాలు, వినియోగ దారుల్ని ఆకట్టుకుంటాయి. అంటూ తన వ్యాపారం గురించి చెబుతున్నారీ బిజినెస్ లేడీ.

**ప్యాకింగూ సహజంగానే....** స్వీట్ల తయారీలోనే కాదు.. వాటిని వినియోగదారులకు అందించే ప్యాకేజింగ్ కోసం కూడా సహజసిద్ధమైన పద్ధతుల్నే అనుసరిస్తున్నారు శ్వేత. ఈ క్రమంలో ఆకర్షణీయమైన ప్యాకేజింగ్‌ని అందిస్తూనే.. ఆ బాక్సుల్ని తిరిగి ఇతర అవసరాల కోసం ఉపయోగించు కోవచ్చుంటున్నారామె. నా వల్ల నా వ్యాపారం వల్ల పర్యా వరణానికి హాని కలగకూడదనేది నా సిద్ధాంతం. అందుకే స్వీట్ల ప్యాకేజింగ్‌కీ ఒకసారి వాడి పడేసేవి కాకుండా.. తిరిగి ఉపయోగించుకునే స్వీట్ బాక్సులు, కంటెయినర్స్‌నే వాడుతున్నా. అలాగే ఆయా సందర్భాల్ని బట్టి మా ప్యాకేజింగ్ కూడా విభిన్న శైలిలో ఉంటుంది. అందుకే స్వీట్ల రుచిలోనే కాదు.. ప్యాకేజింగ్ లోనూ మీ స్టైలే వేరు అంటుంటారు చాలామంది కస్టమర్లు. అంటూ చెప్పుకొచ్చారు శ్వేత.

**బ్యాలన్సింగ్.. తేలికే !...** తన వ్యాపారంతో నలుగురూ ఉపాధి పొందాలని కోరుకున్న శ్వేత. తన సంస్థలో ఎక్కువమంది మహిళల్ని పనిలో పెట్టుకున్నట్లు చెబుతున్నారు. నా చుట్టూ ఉండే మహిళలకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో నా సంస్థలో మహిళల్నే ఎక్కువగా పనిలో పెట్టుకున్నా. ఇక చాలామంది మీరు ఇటు ఇంటిని, అటు బిజినెస్‌ను ఎలా బ్యాలన్స్ చేయగలుగుతున్నారు అని అడుగుతుంటారు. నా దృష్టిలో ఇది కష్టమనుకుంటే కష్టం. తేలిక అనుకుంటే తేలిక. సరైన ప్రణా ళిక, సమయపాలనతోనే ఈ రెండింటినీ బ్యాలన్స్ చేయగలుగు తున్నా. అలాగే మా వారి ప్రోత్సా హం కూడా నన్ను ముందుకు నడిపిస్తోంది. సవాళ్లు అనేవి ప్రతి రంగంలో సహజం. వాటిని అధిగమించి, సృజనాత్మకంగా ఆలోచించినప్పుడే ఉన్నత స్థితికి చేరుకోగలం.. అంటూ తన మాటలతో ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తల్లో స్ఫూర్తి నింపుతున్నారీ మామ్ అంత్రప్రెన్యూర్. ప్రస్తుతం బెంగళూరు వ్యాప్తంగా 30కి పైగా స్టోర్స్‌ని ఏర్పాటుచేసిన శ్వేత.. త్వరలోనే ఇతర రాష్ట్రాలకూ తన వ్యాపారాన్ని విస్తరించనున్నట్లు చెబుతున్నారు.



## వారిపై చెడు ప్రభావం పడేలా..



**ఏం తల్లో ఏమో! పిల్లలను సరిగా పట్టించుకోదు.. సమయానికి వండి పెట్టదు.. అంత చిన్న వాళ్లపై దెబ్బ ఎలా వేయాలనిపిస్తుందో.. పక్కవాళ్లు తమ చిన్నారు లతో ప్రవర్తించే తీరుపై ఇలా ఎప్పుడోకప్పుడు ఇంట్లో మాట్లాడుకుంటూనే ఉంటాం కదా? మన పెంపకం తో పోలిస్తే ఆ పిల్లలకు ఏదో అన్యాయం జరిగి పోతోందని భావిస్తాం కానీ.. అది మనవాళ్లపై చెడు ప్రభావం పడేలా చేస్తుందని తెలుసా?**

తమ పిల్లలు ఆరోగ్యంగా, సంతోషంగా పెరగాలనే ఏ తల్లి అయినా కోరుకునేది. ఎంత ఓపికగా ఉందామనుకున్నా కొన్నిసార్లు శరీరం సహకరించకపోవడం, కుటుంబ పరిస్థితులు వగైరా సహనాన్ని కోల్పోయేలా చేస్తాయి. దాంతో ఓ దెబ్బ వేస్తారు. పోనీ.. ఆఫీసులోనో, బయటికి వెళ్లినప్పుడో ఆలస్యమవుతుంది. దీంతో కాస్త ఆలస్యంగా వండి పెట్టారు. ఇవన్నీ తప్పా ఒప్పా అన్నది పక్కన పెడితే. వీటి గురించి పదే పదే మాట్లాడితే ఆ దుష్ప్రభావం పడేది మీ పిల్లల మీదే చిన్నారులకు అమ్మానాన్నలే తొలి మార్గదర్శకులు. చాలా విషయాలు మిమ్మల్ని చూసే నేర్చుకుంటారు. మీరిలా వాళ్ల తీరు బాలేదు అని అసహనాన్ని చూపిస్తున్నాం అనుకుంటున్నారు కానీ. పిల్లలకీ ఆ అసహనాన్ని తెలియకుండానే అలవాటు చేస్తున్నారు. దీంతో వాళ్లు అన్నకున్నది ఏది జరగకపోయినా దాన్నే ఇంట్లోనూ ప్రదర్శింస్తుంటారు. ఆ ఇంటి పరిస్థితులు మనకు తెలియదు.. అయినా జడ్జ్ చేసేసైతం. అంటే అవతలివాళ్లవైపు నుంచి ఆలోచించాల్సిన అవసరం లేదన్నది నేర్పిస్తున్నట్లేగా?

పైగా వాళ్లఇక ఏది ఇవ్వకపోయినా మంచి అమ్మానాన్నలేనా అని ఆలోచిస్తారట. ఇతరుల తల్లిదండ్రులు అన్నీ అమరుస్తుంటే వాళ్లే సరైన అమ్మానాన్నలు అనీ భావిస్తారట. అంతేకాదు, చిన్న చిన్న విషయాలకే నెగెటివ్‌గా ఆలోచించడం నేర్చుకుంటారనీ చెబుతున్నారు నిపుణులు. కాబట్టి, పిల్లల ముందు అలా ఇతర తల్లిదండ్రుల గురించి నిందిస్తూ మాట్లాడొద్దు. ఇంకా వీలుంటే వాళ్లు లేనప్పుడో, ఆరోగ్యం బాలేనప్పుడో వీలైనంత సాయం చేయండి. ఇతరులతో మంచిగా మెలగడం, సాయం చేయడం వంటివి నేర్పినవారవుతారు. ◻

## అరచేతులు మృదువుగా..

**ఉదయం టిఫిన్లు,** మధ్యాహ్నం భోజనం, రాత్రికి మళ్లీ ఏ చపాతీలో, పుల్కాలో చేసుకుంటాం. ఇదంతా ఒక ఎత్తయితే వంట అయిన తర్వాత పాత్రలు శుభ్రం చేసుకోవడమైతే పెద్ద ప్రవాసమే. గిన్నెలో డిష్‌వాష్ లిక్విడ్ పోసుకుని దాంట్లో స్పాంజి ముంచి పాత్రలను గట్టిగా రుద్దితే గానీ మురికిపోదు. ఈ పనులన్నీ ఎంత జాగ్రత్తగా చేసినా.. లిక్విడ్ అంటుకుని కొన్నాళ్లకు మెత్తగా ఉండే అరచేతులు కాస్తా గరుగ్గా మారిపోతాయి. కొందరికైతే అలర్జీలూ వచ్చేస్తాయి. ఈ బాధలన్నీ లేకుండా ఉండాలంటే ఇలాంటి బ్రష్ మన దగ్గర ఉంటే చాలా సౌకర్యంగా ఉంటుంది. పాత్రలను శుభ్రంచేసే లిక్విడ్‌ను దీంట్లోనే పోసుకుని పైన పట్టుకుని పాత్రలను రుద్దుకుంటే సరిపోతుంది. పైగా జారిపోకుండా పట్టుకోవడానికి ఇది అనువుగానూ ఉంటుంది.





# డ్రగ్స్‌రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## ఆదిత్య కళాశాల డైరెక్టర్ రామలింగారెడ్డి

**మదనపల్లె, అక్టోబర్ 22 ప్రభాతవార్త :**



డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామంటూ ఆదిత్య కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్. రామలింగారెడ్డి, ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఎస్ఐ జబీబుల్లా, గ్రామజ్యోతి సొసైటి కోఆర్డినేటర్ సుబద్రలు తెలిపారు. మంగళవారం పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్, నెహ్రు యువకేంద్ర గ్రామశక్తి సొసైటి ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇతర దేశాల నుండి కొంతమంది మాదక ద్రవ్యాలను దిగుమతి చేసుకుని పలువురిని మత్తు పదార్థాలకు బానిసలు చేస్తున్నారన్నారు. మాదక ద్రవ్యాల గురించి సమాచారం ఇవ్వాలన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనవుతూ బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. తల్లిదండ్రుల ఆసయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఓ చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు, యూనియన్ భాస్కర్, అరుణ్ కుమార్‌రెడ్డి, అధ్యాపకులు ఈశ్వర్‌రెడ్డి, దర్శన్, గోపి, విద్యార్థులు పాల్గొన్నారు.

# 24న ఆర్‌టిపిపి భూ నిర్వాసితుల సమావేశం

## భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలి

**యర్రగుంట్ల, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**



రాయలసీమ ధర్మల్ పవర్ ప్రాజెక్టు(ఆర్‌టిపిపి) ఏర్పాటు కోసం వివిధ దశలలో భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు కల్పించాలని ఈనెల 24వ తేదిన ఆర్‌టిపిపిలో సమావేశం నిర్వహిస్తున్నామని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పోస్ని శివయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వి.గంగా సురేష్ తెలిపారు. మంగళవారం ఆర్‌టిపిపిలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఆర్టిపిపి నిర్మాణం కోసం రైతులు కన్నతల్లిలా చూసుకునే భూములను వదులుకున్నారన్నారు. భూమి కోల్పోయిన వారికి 50శాతం ఉద్యోగాలు కల్పిస్తామని జీఓ 98లో స్పష్టంగా ఉన్నప్పటికి ప్రభుత్వ ఉత్తర్వులను జెన్‌కో యాజమాన్యం, ప్రభుత్వాలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా కాలయాపన చేస్తున్నాయన్నారు. ఆర్‌టిపిపిలో జూనియర్ ప్లాంట్ అసిస్టెంట్(జెపిఎ) ఉద్యోగాలు వందలాది ఖాళీగా ఉన్న నోటిఫికేషన్ విడుదల చేయలేదన్నారు. 2011లో నోటిఫికేషన్ ఇచ్చి ఇప్పటివరకు ఒక్క నోటిఫికేషన్ కూడ ఇవ్వి ఉద్యోగాలు భర్తీ చేయలేదన్నారు. మరోవైపు దొడ్డి దారిన నోటిఫికేషన్ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తూ భూ నిర్వాసితుల పొట్ట కొడుతున్నారన్నారు. కొంతమంది కాంట్రాక్టు ఉద్యోగులు చాలీచాలని జీతాలతో కొంతమంది ఎటువంటి ఉపాధి లేక అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం భూ నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలని వారు కోరారు. భూ నిర్వాసితులు అందరూ అక్టోబర్ 24న ఆర్టిపిపిలో జరిగే భూ నిర్వాసితుల సమావేశంలో పాల్గొనాలని కోరారు.

# ఆధార్ సెంటర్‌లను పరిశీలించిన ఎంపీడీఓ



**యర్రగుంట్ల, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఆధార్ శిబిరాలను ఎంపీడీఓ వెంకట రమణయ్య మంగళవారం పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కలమల్ల, మాలెపాడు, హనుమానగుత్తి, చిలమకూరు, చిన్న దండ్లూరు, నిడిజివ్వి గ్రామాలలో ఆధార్ శిబిరాలను ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఆధార్ కార్డులకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే ఆధార్ కేంద్రాల వద్దకు వెళ్లి సరి చేసుకోవాలని ఆయన సూచించారు.

# గొర్రెలకు, మేకలకు సామూహిక నర్తన నివారణ మందులు



**ముద్దనూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**

ముద్దనూరు గ్రామ పంచాయతీ పరిధిలోని డిఎం పల్లె గ్రామం నందు మంగళవారం గొర్రెలు మరియు మేకలకు సామూహిక నట్టల నివారణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 950 గొర్రెలకు మరియు 175మేకలకు నట్టల నివారణ మందు త్రాపించడం జరిగింది. జమ్మలమడుగు డిఎల్‌పియు సహాయ సంచాలకులు డాక్టర్ వెంకట రామిరెడ్డి తనిఖీ చేశారు. వారు గొర్రెలు మరియు మేకల కాపరులకు నట్టల నివారణ మందు త్రాపించడం వలన కలుగు లాభాలను వివరించారు. అర్హులైన గొర్రెల కాపరులు, గొర్రెల షెడ్లకు అప్లై చేసుకోవలసినదిగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వాసా శ్రీనివాస, సహాయ సంచాలకులు, ముద్దనూరు వారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కొండాపురం పశువైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ రాజు మరియు ముద్దనూరు మండల అనిమల్ హస్బెండ్రీ అసిస్టెంట్స్ సూర్య బాబు, అటెండర్స్, గొర్రెల యజమానులు, గిరిబోయిన శీనయ్య, కాపరులు పాల్గొన్నారు.

# తాగునీటి బోరు ప్రారంభం

**చిన్నమండెం,అక్టోబర్ 22, ప్రభాతవార్త:**

చిన్నమండెం మండలం సి.పొలిమేరపల్లె గ్రామం కాయలవాండ్లపల్లెలో మంగళవారం తాగునీటి బోరును రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరులు లక్ష్మీప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. కాలయవాండ్లపల్లెలో తాగునీటి కొరకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతోంది. అంతకముందు వర్షాలు పడ్డప్పటి నుంచి నీటి సరఫరా జరుగుతోంది. ఆ గ్రామంలో ఎలాంటి నీటి వనరరులు లేవు. గతంలో ఉన్న బోరు ఎండిపోవడం జరిగింది. తాగునీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్న గ్రామస్తుల సమస్యను తెలుసుకున్న మంత్రి కాయలవాండ్లపల్లెలో తాగునీటి బోరు ఏర్పాటు చర్యలు తీసుకున్నారు. దీనికి శాశ్వత పరిష్కారం చూపే ఉద్దేశంతో మంత్రి స్వయంగా చొరవ తీసుకొని నూతన బోరు వేయించడం జరిగింది. సదరు బోరును మంగళవారం టిడిపి నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులతో కలిసి లక్ష్మీప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. తమ గ్రామ నీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన మంత్రికి ఈ సందర్భంగా గ్రామస్తులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు సూచనలు-ఏవో

**ముద్దనూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**




ముద్దనూరు మండలం యామవరం గ్రామంలో పొలం పిలస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సంధర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతు దుగ్గిళ్ల పుల్లయ్య సాగు చేసిన వరి పంటను పరిశీలించి తగు సూచనలు, సలహాలు అందించినట్లు తెలిపారు. కాండం తొలుచు పురుగు నివారణ చర్యలు గురించి రైతుకు వివరించారు. అలాగే రైతు క్రమి సంహారక మందులు పిచికారి చేసే విధానాన్ని పరిశీలించి తగు జాగ్రత్తలు తెలిపారు. ఉదయం పూట కానీ సాయంత్రం వేళల్లో మాత్రమే మందులు పిచికారి చేయాలని సూచించారు. అలాగే పొలములో గట్ల వెంబడి కలుపు మొక్కలు లేకుండా చూడాలని సూచించారు. రైతు మాట్లాడుతూ వరి పంటలో కంకులు తాలు ఎక్కువపోతోందని వివరించారు. వరి పంటలో కంకి మరియు వెన్ను దశలో నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రతి రైతు పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని సలహాలు, సూచనలు పొంది మరింత అవగాహణ పొందాలని కోరారు. తదుపరి ఆముదం పంటను పరిశీలించినట్లు ఆముదం పంటలో పచ్చ పురుగు ఉధృతి కనిపిస్తుంది అని తగు నివారణ చర్యలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యమ్.పి.ఈ.ఓ గంగయ్య, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రామసుధ, నూర్జహాత్, సల్మా తదితరులు పాల్గొన్నారు.

# రెండు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**గాలివీడు, అక్టోబర్ 22(ప్రభాతవార్త):**

మండల పరిధిలోని గోపనపల్లె, అరవీడు రైతు సేవా కేంద్రాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి మురళీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గోపనపల్లె, అరవీడు గ్రామాల రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ ప్రతి మంగళ, బుధవారాలలో మండలంలో రోజుకు రెండు రైతు సేవా కేంద్రాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులకు పొలంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ సిబ్బంది కలిసి రైతులకు వ్యవసాయంలో సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు వారి సందేహాలను నివృత్తి చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మనీ, అగ్రికల్చర్ ఏఈఓ మనీ, అగ్రికల్చర్ అసిస్టెంట్ అరుణ్‌ప్రకాష్‌రెడ్డి, బాబు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# రైతులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ




**మైదుకూరు,అక్టోబర్ 22,ప్రభాతవార్త:**

కడప జిల్లా మైదుకూరు మండలంలోని కెవికె ఒనిపెంట కృషి విజ్ఞానం నందు సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి డాక్టర్ యం.బాలకృష్ణ,మృతిక శాస్త్ర విభాగ క్షేత్ర ప్రదర్శనలో భాగంగా వేరుశనగ రకాలైన కదిరి లేపాక్షి(కె-1812) మరియు నిత్య హరిత(బిసిజిఎస్ -1157) లను కమలాపురం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగలు వచ్చే వివిధ చీడపీడలు మరియు వాటి నివారణ మార్గాలు, విత్తన శుద్ధి పోషక యాజమాన్య పద్దతుల,నీటి యాజమ్యా పద్దతుల గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులకు విత్తన సరఫరా సకాలంలో చేసినందుకు కెవికె శాస్త్రవేత్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆరోగ్యంగా ఉండాలంటే నియమాలు పాటించాలి




ఉచిత వైద్యశిబిరంలో పాల్గొన్న వైద్య బందం

**పీలేరు, అక్టోబరు 22 ప్రభాతవార్తః**

ప్రజలు ఆరోగ్యకరంగా ఉండాలంటే ఆరోగ్య నియమాలు విధిగా పాటించాలని తలపుల పీహెచ్‌సీ వైద్యాధికారి చంద్రశేఖర్‌నాయక్ తెలిపారు. మంగళవారం మండలంలోని ముదుపులవేముల పంచాయతీ కుమ్మరపల్లెలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి అధిక వర్షాలు, ఆరోగ్య నియమాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పరిశుభ్రమైన నీరు, గాలి ఆహారం, పరిసరాలు, వ్యాధులు లేని సమాజానికి ఎంతో అవసరమన్నారు. లేదంటే నీళ్ల విరేచనాలు, టైఫాయిడ్, పచ్చకామెర్లు, పోలియో తదితర అంటు వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. నీటిని కాచి చల్లార్చిన నీటిని, క్లోరినేషన్ విధానంలో శుద్ధిచేసిన నీటిని తాగాలన్నారు, పరిశుభ్రమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన 28మందికి వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పర్యవేక్షకులు కష్ణయ్య, వసుంధర, నాగముత్యం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సప్లయి ఛానల్ మరమ్మతులు

**పీలేరు, అక్టోబరు 22 ప్రభాతవార్తః**

తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి, నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు పింఛానది నుంచి పీలేరు ప్రజల నీటి అవసరాల కోసం నిర్మించిన సమ్మర్ స్టోరేజీ ట్యాంకుకు నీరు వచ్చే సప్లయిఛానల్ మరమ్మతులకు గురవడంతో ఎమ్మెల్యే స్పందించి సప్లయి ఛానల్ మరమ్మతులను పీఏ సత్య, పంచాయతీఈ ఈఓ గురుమోహన్ మాజీ సింగిల్ విండో చైర్మన్ యల్లెల రెడ్డెప్పరెడ్డి, తెదేపా నేతలు పసుపులేటి లక్ష్మీకర, మనోహర్, చిన్నరెడ్డెప్పరెడ్డి తదితరులు దగ్గర ఉండి జేసీబీఓ సప్లయిఛానల్ మరమ్మతులు చేయించారు.



జేసీబీతో సప్లయి ఛానల్ మరమ్మతులు చేస్తున్న దశ్యం

# అంగన్‌వాడి టీచర్ మాకొద్దు

## సిడిపిఓకు గ్రామస్థులు ఫిర్యాదు

**మదనపల్లె, అక్టోబర్ 22 ప్రభాతవార్త :**



ప్రచారంచేస్తున్న దృశ్యం

అవినీతి అంగన్‌వాడీ టీచర్ మాకొద్దుంటూ గ్రామస్థులు, టిడిపి నాయకులు సిడిపిఓకు మంగళవారం ఫిర్యాదు చేయడం జరిగింది. తంబళ్లపల్లె మండలం గోపిదిన్నె గ్రామం ఉప్పూరివాండ్లపల్లె, కొత్తపల్లి, బల్లాపురంవాండ్లపల్లె పరిధిలో ఉన్నటువంటి అంగన్‌వాడీ కేంద్రంలో పనిచేస్తున్న టీచర్‌ను వెంటనే తొలగించాలంటూ పీడి, సిడిపిఓకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు సిడిపిఓ గ్రామస్థులతో అంగన్‌వాడీ కేంద్రంలో విచారణ చేపట్టారు. విచారణలో గ్రామస్థులు పలు ఫిర్యాదులు చేశారు. ప్రభుత్వం మంజూరు చేసే పౌష్టికాహారాన్ని పిల్లలకు ఇవ్వకుండా బయట విక్రయించి సొమ్ము చేసుకుంటోందన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో అప్పుడు ఏకపక్షంగా ఉద్యోగంలో ఉంచారని విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పిల్లలను పట్టించుకోవడం లేదన్నారు. పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలో పెట్టి సొంత పనులు చేసుకుంటోందన్నారు. ఈ టీచర్‌ను వెంటనే తొలగించాలని సిడిపిఓ సమక్షంలో గ్రామ ప్రజలు తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు వెంకటరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, వీరాంజనేయులు, రవినాయక్, సుధాకర్‌నాయక్, గంగరాజు, ఉత్తమరెడ్డి, రమణారెడ్డి, శ్రీరాములు పాల్గొన్నారు.

## ముబైల్ ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి-ఎండీఓ

**ముద్దనూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**



ఈనెల 22వ తేది నుండి 25వ తేది వరకు ముద్దనూరు మండల పరిధిలోని గ్రామ సచివాలయాలలో ఆధార్ ముబైల్ కేంద్రాలను ఏర్పాటుచేసి ప్రజలకు ఆధార్ సేవలను అందించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.ముకుందా రెడ్డి మంగళవారం నాడు తెలిపారు. 22, 23వ తేదీలలో ముద్దనూరు గ్రామ పంచాయతీ కార్యాలయం, 24న యామవరం గ్రామ సచివాలయం, 25న కొర్రపాడు గ్రామ సచివాలయం కార్యాలయంలో ఆధార్ క్యాంపులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఆధార్ కార్డుకు సంబంధించిన చిరునామ మార్పు, ఫోటో మార్పు, ముబైల్ నెంబర్‌కు ఆధార్ లింకు చేయుట, వేలిముద్ర అప్‌డేట్ మొదలగు సేవలు ప్రజలకు అందించడం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# జాబ్ మేళాలో 46మంది ఎంపిక




సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సుధాకర్

**పీలేరు,అక్టోబరు 22 ప్రభాతవార్తః**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ది సంస్థ, సీడ్ ఆఫ్ అండ్ డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంటు ఆఫీసు వారి ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాల నందు జాబ్ మేళా మంగళవారం నిర్వహించారు. ఈజాబ్‌మేళాలో 4 కంపెనీలు పాల్గొన్నాయి. ముత్తూట్ ఫైనాన్స్, టాటా క్యాపిటల్, యంగ్ ఇండియా , క్రెడిట్ యాక్సెస్ కంపెనీల ప్రతినిదులు నిర్వహించిన ఇంటర్వ్యూలో 86 మంది హాజరు కాగా 46 మంది ఎంపికైయ్యారు. ఎంపికైన అభ్యర్థుల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్, జిల్లా ఎంప్లాయిమెంటు అధికారి దోనప్ప, స్కిల్ డెవపల్‌మెంటు ప్లేస్మెంట్ అధికారి వెంకటేష్, ఏపీఎస్‌డీసీ స్కిల్ కోఆర్డినేటర్ హరీష్ పాల్గొన్నారు. అలాగే ఏపీఎస్‌ఎస్‌డీసీ మేనేజరు పీలేరు నియోజకవర్గంలో అమలు చేస్తున్న స్కిల్ హబ్ కోర్సుల గురించి కూడా తెలియజేశారు. ఇప్పటి వరకు 180 మంది సభ్యులకు శిక్షణ ఇవ్వడం జరిగింది వారిలో 113 మందిని వివిధ కంపెనీలకు పంపామన్నారు.

# ట్రాన్స్‌కో డిప్యూటీ ఈఈగా అమీర్‌బాషా

**పీలేరు, అక్టోబరు 22 ప్రభాతవార్తః**



ఏపీఎస్‌పీడీసీఎల్ పీలేరు ట్రాన్స్‌కో ఆపరేషన్ సబ్ డివిజనల్ డిప్యూటీ ఎగ్జిగూటివ్ ఇంజినీరుగా అమీర్‌బాషా బాద్యతలు మంగళవారం స్వీకరించారు. చిత్తూరు హెచ్‌టీ మీటర్ల విభాగంలో ఇంజినీరుగా పనిచేసిన ఆయన ప్రస్తుతం డిప్యూటీ ఎగ్జిగూటివ్ ఇంజినీరుగా బదిలీపై వచ్చారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ విద్యుత్ సర్వీసుల పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో స్పందించి వారికి సహకరిస్తామని, అలాగే విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం కూడా తమ వంతు బాద్యతగా కషిచేస్తామన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికే గ్రామసభలు



**పులివెందుల రూరల్, అక్టోబరు 22, ప్రభాతవార్త ః**

రెవెన్యూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తోందని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు నజీర్ అహమ్మద్ పేర్కొన్నారు. మంగళవారం పులివెందుల మండలంలోని రచ్చుమర్రిపల్లె గ్రామ రెవెన్యూ పరిధిలో రెవెన్యూ అధికారులచే గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను సర్వే ప్రాజెక్టులో సర్వే పూర్తయిన గ్రామాల్లో వివిధ భూ సమస్యలపై రైతులతో గ్రామసభలు నిర్వహించి వాటి పరిష్కారానికి కృషి చేసే విధంగా ప్రభుత్వం తెలియజేస్తుందన్నారు. కావున రైతాంగం ఈ కార్యక్రమాలను సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కొప్పుల వెంకటరామిరెడ్డి, కొప్పుల లక్ష్మిరెడ్డి, తదితరులు పలు సమస్యలను తహసీల్దారు దృష్టికి తీసుకురాగా తహసీల్దారు కార్యాలయంలో కలవాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# చీనీతోటలో యాజమాన్య పద్ధతులపై శిక్షణ

**తొండూరు, అక్టోబరు 22, ప్రభాతవార్త ః**

తొండూరు మండలంలోని భద్రంపల్లెలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా చీనీతోటలు పూత, పిందె దశలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. లేత ఇగుర్లు, పిందె దశలో రైతులు సరైన నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలని తెలిపారు. పిచికారి చేయాల్సిన మందుల గురించి వివరించారు. దోస, కర్బూజా పంటల సాగుకు మల్చింగ్ పేపరు ఆసక్తి గల రైతులు రైతేసేవా కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.




# మాకు న్యాయం చేయడం

**వీరబల్లి, అక్టోబర్ 22,ప్రభాతవవార్త :**



మండలంలోని మట్లి గ్రామ పంచాయితీ, పుల్లంరాజుగారిపల్లెకు చెందిన రైతులు అనుభవంలో ఉన్న భూమిని మరొకరికి పాట్టా ఇచ్చారంటూ వాపోయారు. మంగళవారం స్థానిక విలేఖర్లతో రైతులు రెడ్మెయ్య రాజు, రెడ్డెమ్మ, రామచంద్రరాజు, చంద్రశేఖర్ రాజులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ప్రభుత్వ భూములు మా అనుభవంలో ఉన్నాయన్నారు. సర్వే నెంబర్ 448లో 2.06సెంట్లు భూమిని అదే గ్రామానికి చెందిన రైతు పేరు మీద గతంలో పట్టా ఇచ్చారన్నారు. ఈ విషయం తమకు తెలిదన్నారు. ఎటువంటి సాగు చేయకుండా రికార్డుల్లో ఖాలీగా ఉందని ఇవ్వడం ధర్మం కాదని తెలిపారు. కాగా ప్రస్తుతం ఈ భూమిని కొలత వేయడానికి వచ్చిన రెవెన్యూ సిబ్బందిని అడ్డుకున్నారు. ఈ విషయాన్ని స్థానిక తాహశీల్దార్ శ్రావణికి తెలపడం జరిగిందన్నారు. ఈ విషయమై సంబంధిత విఆర్ఓను వివరణ కోరగా రికార్డుల్లో చుక్కల భూమిగా ఉన్నాయన్నారు. రికార్డు ప్రకారమే ఆ భూమి కాళీగా ఉండడంతో పట్టాలు ఇచ్చామని ఆయన తెలిపారు.

# పోస్ట్ మెట్రిక్ రెన్యూవల్ స్కాలర్షిప్ కొరకు విద్యార్థులు దరఖస్తు ఆకరి తేది అక్టోబర్ 30

**మైదుకూరు,అక్టోబర్ 22,ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సాంఘిక సంక్షేమ శాఖ వైఎస్సార్ జిల్లా పోస్ట్ మెట్రిక్ రెన్యూవల్ సంబంధించి స్కాలర్షిప్ పొందుతకు 2024-25 సంవత్సరమునకు గాను కళాశాలలో చదువుతున్న అర్హులైన విద్యార్థులు వెంటనే కళాశాల జ్ఞానభుమివెబ్‌సైట్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.మరియు రిజిస్ట్రేషన్ చివరి తేదీ అక్టోబర్ 30,2024వ తేదీ వరకు ఇవ్వడం జరిగినది.కళాశాలలో విద్యార్థులు దరఖాస్తూ నమోదు చేసుకున్న తర్వాత వెంటనే బయోమెట్రిక్ కూడా పూర్తి చేయాలి. ఈ మేరకు వైయస్సార్ జిల్లాలో ఉన్న అన్ని కళాశాలల యాజమాన్యాల ప్రధాన చార్యులు మరియు సిబ్బంది మీ కళాశాలలో చదువుతున్న రెన్యువల్ విద్యార్థుల రిజిస్ట్రేషన్ పూర్తి చేసి జిల్లా సంక్షేమ శాఖలకు ఆన్‌లైన్‌లో విద్యార్థులు దరఖాస్తులను తక్షణమే పంపించవలసినదిగా తెలియజేశారు.భారత ప్రభుత్వం సామాజిక న్యాయం మరియు సాధికారికి మంత్రిత్వ శాఖ వారి ఉత్తర్వుల ప్రకారం కళాశాలలో చదువుతన్న ఎస్సీ విద్యార్థులందరూ మీ సమీప పోస్ట్ మ్యాన్ సహకారంతో కళాశాల యందు ఐపిపిబి అకౌంటు ఓపెనింగ్ క్యాంపు నిర్వహించవలసిందిగా కోరుచున్నారు.దీనికిగాను కేవలం ఎస్సీ స్టూడెంట్ ఆధార్ కార్డు, మొబైల్ అవసరం ఉంటుంది, ఈ అకౌంట్‌కు ఎన్ పి సిఐ (నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా)లింకు వెంటనే అవడం వల్ల స్కాలర్షిప్ అమౌంట్ ఇబ్బంది లేకుండా క్రెడిట్ చేయబడుతుంది ఎస్సీ విద్యార్థులు తమ స్కాలర్షిప్ అమౌంట్ పోస్ట్ ఆఫీసులో,పోస్ట్ మ్యాన్ వద్ద లేదా మొబైల్ బ్యాంకింగ్ మరియు యుపిఐ ద్వారా డ్రా చేసుకోవచ్చు అని తెలియజేశారు.

# బయనపల్లెలో పొలం పిలుస్తోంది



**రైల్వేకోడూరు,అక్టోబర్ 22,ప్రభాతవార్త:**

మండలంలోని బైనపల్లి కెసి అగ్రహారం గ్రామాలలో వ్యవసాయ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా సుధాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు భూసార పరీక్షలను చేసుకోవాలని రైతులు ఎరువుల వాడకం చేస్తే రసాయనికి ఎరువుల వల్ల ఖర్చు తగ్గి రైతులు అధిక దిగుబడులు పొందవచ్చని అన్నారు. ప్రతి పంటకు తప్పనిసరిగా సూక్ష్మ పోషకాలను అందిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని అన్నారు. ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్ మాట్లాడుతూ అరటి బొప్పాయి మామిడిలో అధిక దిగుబడులకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు.కూరగాయలు వరినారు పూల పంలటకు ఉద్యాన శాఖ ద్వారా రాయితీ అందించడం జరుగుతందన్నారు. కొండారెడ్డి మాట్లాడుతూ తమ కంపెనీ ఆయిల్ ఫామ్ ను కొనుగోలు చేయుటకు సిద్దంగా ఉందని ఆయిల్ ఫామ్ స్పందించటంలో మెలుకవలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విహెచ్ మార్కెటింగ్ సిబ్బంది, ఏపీ సి ఎన్ ఎఫ్, ఏ హెచ్ ఏ లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వాలంటీర్లను యదావిధిగా కొనసాగించాలి

## ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి

**మదనపల్లె, అక్టోబర్ 22 ప్రభాతవార్త :**



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

బలవంతంగా రాజీనామాలు చేయించిన వాలంటీర్లను యదావిధిగా కొనసాగించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. మంగళవారం సంతగేటులోని ఏఐటియుసి కార్యాలయంలో వాలంటీర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో 2.60లక్షల మంది వాలంటీర్ల అందరిని విధుల్లో కొనసాగిస్తామని రూ.10వేలు వేతనం ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతున్నా ఇంతవరకు వాలంటీర్ల బకాయి వేతనాలు కాని కొనసాగింపుపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలన్నారు. కరోనాలో ప్రాణాలకు తెగించి పనిచేసిన వాలంటీర్లను గుర్తించాలన్నారు. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్న పరిస్థితుల్లో వాలంటీర్ల ఉద్యోగమే ప్రధాన ఆదాయ వనరుగా కుటుంబాన్ని పోషించుకునేవారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సురేష్‌కుమార్, మురళి, వెంకటరమణ, వాలంటీర్లు రాజశేఖర్‌నాయుడు, మహేష్, మురళి,సురేష్,బాలాజి, ప్రభావతి, స్వాతి, శ్రీదేవి పాల్గొన్నారు.


# ఆధార్ క్యాంపును పరిశీలించిన ఎంపీడీఓ

**ఖాజీపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**

ఖాజీపేట మండలంలోని ఖాజీపేట-2 సచివాలయ పరిధిలో ఏర్పాటుచేసిన ఆధార్ క్యాంప్‌ను మంగళవారం నాడు ఎంపిడీఓ దివిజ సంపతి పరిశీలించారు. గతంలో ఆధార్ కార్డుల్లో మార్పుల కోసం ఆధార్ సెంటర్ల వెంబడి తిరిగే వారని ఇప్పుడు ఆ అవసరం లేకుండా సచివాలయాల్లో ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నామని మండలంలోని ప్రజలు తమ ఆధార్ కార్డుని అప్డేట్ చేసుకోవడానికి గాని, ఆధార్ కార్డులో పేరు తప్పులు, మార్పులు, చిరునామా మార్పులు, పుట్టినరోజు మార్పులు తదితర మార్పులు చేసుకోవడానికి అవకాశం ఉన్నదని, తగిన ఋజువులు చూపించి మార్పులు, ఆధార్ కార్డుకి సంబంధించిన ప్రతి పని చేసుకోవచ్చని తెలిపారు.

### ఉచిత ఆధార్ కేంద్రాలు

23వ తేదిన అప్పనపల్లి, నాగసానిపల్లి, 24న పత్తూరు, 25న తవ్వారిపల్లి గ్రామాల్లో ఉచిత ఆధార్ సేవా కేంద్రాలు ఏర్పాటుచేస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. ఆధార్‌లో మార్పులను చేసుకోదలచిన వారు ఉచిత సేవ కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దివిజ సంపతి, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ హేమలత, డిజిటల్ అసిస్టెంట్ నరసింహ, మహిళా పోలీసు సౌజన్యలు పాల్గొన్నారు.



## చిరు వ్యాపారులకు పన్ను మినహాయింపు

**ఎమ్మెల్యే షాజహాన్‌బాషా**



చిరు వ్యాపారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**మదనపల్లె, అక్టోబర్ 22 ప్రభాతవార్త :**

పట్టణంలో రోజూ వ్యాపారం చేసుకునే చిరువ్యాపారులు, రైతులకు మున్సిపల్ పన్ను మినహాయింపు చేస్తున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. మంగళవారం వారపుసంత, రైతుబజార్‌లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణానికి కూరగాయాలు విక్రయానికి తెచ్చే రైతులకు, చిరు వ్యాపారులకు ఇకనుంచి పన్ను తీసుకునే విధానం ఉండదన్నారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వారపుసంత, మార్కెట్, రైతుబజార్‌ల్లో విక్రయించే బడా వ్యాపారస్తుల నుంచి మాత్రమే పన్నులు వసూలు చేయడం జరుగుతుందన్నారు. తోపడు బండ్లు, నెత్తిపై గంప పెట్టుకుని కూరగాయలు, పండ్లు విక్రయించే వారి వద్ద నుంచి పన్ను వసూలు కార్యక్రమం ఉండన్నారు. ఈ మేరకు మున్సిపల్ కమీషనర్‌కు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎక్కడైనా అధికంగా పన్నులు వసూలు చేసినట్లు తన దృష్టికి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చిరు వ్యాపారుల కోసం అధిక ప్రధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. అరకొర వ్యాపారం చేసే చిరు వ్యాపారులకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతుబజార్, వారపుసంతలో మెరుగైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకొంటామన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీల, కౌన్సిలర్ గాంధీ, టిడిపి మైనార్టీ నాయకులు ఎస్.ఎ.మస్తాన్, మోహన్, త్యాగరాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## పీఆర్ హైస్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆపదలో ఉన్న చిన్నారికి రూ.67వేలు ఆర్థిక సాయం



**జమ్మలమడుగు, అక్టోబరు 22, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు పట్టణంలోని పతంగె రామన్నరావు శతాబ్ది ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో 2002-03 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు జమ్మలమడుగు పట్టణంలోని మిఠాయిగిరి వీధిలో నివసించే హాజీ మరియు అష్రఫ్ దంపతుల కుమారుడు చిన్నారి మహమ్మద్ అయాన్ పుట్టిన వెంటనే ఆరోగ్యపరంగా ఇబ్బంది పడుతున్నాడు. ఊపిరితిత్తుల సమస్యతో సెప్టెంబరు 10వ తేదీ పుట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రైవేటు ఆసుపత్రిలో ఖరీదైన వైద్యం చేయించుకుంటూ ఉన్నాడు. దీంతో తల్లిదండ్రులు తమ చిన్నారి ప్రాణాలు కాపాడుకోవడానికి లక్షలు వెచ్చించి వైద్యం చేయిస్తున్నారు. తమ చిన్నారి వైద్యం కోసం ఆర్థిక భారం పడడంతో చిన్నారి వైద్యానికి దాతల సహాయాన్ని ఆశిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న జమ్మలమడుగు పట్టణంలోని మన పీఆర్ హైస్కూల్ సొసైటీ ఫౌండేషన్ సభ్యుల ద్వారా చిన్నారి కుటుంబానికి స్నేహితులంతా కలసి దాదాపు రూ.67వేలు నగదు సమకూర్తి అందజేశారు. పీఆర్ స్కూలు సొసైటీ ఎఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పఠాన్ ఖాజా షరీఫ్‌ఖాన్, కోవెలకుంట్ల ఖాజామొహిద్దీన్, బేపారి మహ్మద్ మజహర్ అలీ, వేల్పుల శ్రీనివాసులు యాదవ్, అనంతగిరి నరసింహులు, శ్రీనాథ్, పిట్టా రాముడు, మహ్మద్ రఫీ తదితర మిత్రులు పాల్గొన్నారు. బాధిత చిన్నారి కుటుంబానికి ఇంకా ఎవరైనా వైద్య ఖర్చుల కోసం సహాయం చేయాలనుకునేవారు షేక్ ఆఫ్రిన్ 9182865153, షరీఫ్ ఖాన్ 8008342933 నెంబర్లను సంప్రదించి ఫోన్‌పే ద్వారా సహాయం చేయాలని కోరుతున్నారు.

## ఇద్దరికి జరిమానా విధించిన న్యాయమూర్తి

**పీలేరు, అక్టోబరు 22 ప్రభాతవార్త:**

మహిళపై దౌర్జన్యం చేసిన కేసులో ఇద్దరి నిందితులను ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి మురళి రూ.6వేలు జరిమానా విధించినట్లు సీఐ యుగంధర్ మంగళవారం తెలిపారు. పట్టణంలోని పద్మావతినగర్‌కు చెందిన రత్నకుమారిపై కేవి.పల్లె మ ండలంల మద్దిపట్లవారిపల్లెకు చెందిన జయరామయ్య చెన్నారెడ్డి కాలనీకి చెందిన చెన్నారెడ్డి అనే ఇద్దరు 2012లో ఇంటిలో చొరబడి దాడింకి పాల్పడి రూ.40వేలు విలువచేసే వస్తువులు ధ్వంసం చేశారు. ఈమేరకు కేసు నమోదుచేసిన పోలీసులు కోర్టుకు సమర్పించారు. న్యాయవాధి శారద బాధితురాలి తరఫున వాదనలు వినిపించారని సీఐ తెలిపారు. వాదోపవాదనలు విన్న న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో ఇద్దరికి జరిమానా లేదా మూడు నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారని సీఐ తెలిపారు.

## నగరంలో ఉన్న బదిరుల ప్రత్యేక పాఠశాలలు, ఓల్డేజ్ హోం, ప్రభుత్వ బాలుర గృహాలు, పరిశీలన గృహం విజిట్

**కడప లీగల్, అక్టోబరు 22, ప్రభాతవార్త:**

ఏపీ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్. బాబా ఫక్రుద్దీన్ నగరంలో ఉన్న బదిరుల ప్రత్యేక పాఠశాలలు, ఓల్డేజ్ హోం, ప్రభుత్వ బాలుర గృహాలు, పరిశీలన గృహం విజిట్ చేయడం జరిగింది. వంట శాలను, వసతి గదులను, డైనింగ్ హాలును, స్టోర్ రూంను పరిసరాలను పరిశీలించారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ నెంబర్ 15100, తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, కడప నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఈనెల 27న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కృత్రిమ అవయవాల శిబిరం

**ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేది ఆదివారం జైపూర్ పరికరాల అమరికా శిబిరం నిర్వహిస్తున్నామని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. కర్ణాటక రాష్ట్రం హుబ్లీ, విద్యానగర్‌కు చెందిన ఆల్ ఇండియా జైన్ యూత్ ఫెడరేషన్ (రి) మహావీర్ లింబ్ సెంటర్ సహకారంతో ప్రొద్దుటూరు మానకవ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర్ల పేటలోని సంస్థ కార్యాలయంలో ఉచిత జైపూర్ కృత్రిమ కాలు, చెయ్యి అమరిక శిబిరం నిర్వహిస్తున్నామని దివ్యాంగులను పరీక్షించి అవసరమైన వారికి కొలతలు తీసుకొని కృత్రిమ అవయవములు(కాలు, చెయ్యి) అమర్చుతారని వివరించారు. అవసరమైన వారు 24వ తేది గురువారం లోపు పేర్లు నమోదు చేసుకోవాలని వివరించారు. శిబిరంలో కొలతల ప్రకారం తయారు చేసిన కృత్రిమ కాలు, చెయ్యి అమర్చుతారని, ఈ క్యాంపు నందు పిల్లల నుంచి పెద్దల వరకు 70సంవత్సరాల లోపల వారు అర్హులని తెలిపారు. జగద్విఖ్యాత జైపూర్ వారి కృత్రిమ కాలు, చేయి అమర్చడం వల్ల అందరిలాగ నడవవచ్చు, పరిగెత్తవచ్చు, నాట్యము చేయవచ్చే, ఈత కొట్టవచ్చు, సైకిల్ తొక్కవచ్చు, అన్ని పనులు సాధారణ వ్యక్తిలాగా చేసుకోవచ్చని వివరించారు. పేరు నమోదు కొరకు సన్నుతి శ్రీధర్ 99661 66359, యస్.సత్యనారాయణ 98491 34570, నరసింహులు 83740 95280, సుబ్రమణ్యం 90004 90905 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు. క్యాంపుకు వచ్చేవారు ఆధార్ జిరాక్స్, వికలాంగుల సర్టిఫికెట్ జిరాక్స్‌తో రావాలని తెలిపారు.

## ఇండెన్ గ్యాస్ కస్టమర్లకు సత్కారం



**రాజంపేట అర్బన్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**

ఇండెన్ గ్యాస్ ఆవిర్భవించి 60ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం రాజంపేట డిస్ట్రిబ్యూటర్ రాచూరి రాధాకృష్ణ, బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడును దుశ్శాలువతో సన్మానించారు. దేశ వ్యాప్తంగా ఇండెన్ గ్యాస్ ఏజన్సీ 60ఏళ్లు పూర్తి చేసుకున్న సంధర్భంగా వినియోగదారులను గుర్తించి సన్మానించడం ఎంతో గర్వకారణం అని ఈ సంధర్భంగా రమేష్ నాయుడు వారితో అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండెన్ గ్యాస్ కార్యాలయ సిబ్బంది, డెలివరి బాయ్‌లు, వినియోగదారులు పాల్గొన్నారు.

## హనుమంతునికి ప్రత్యేక పూజలు





**బద్వేలు అర్బన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**

పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి అభిషేకం, సిందూరం అర్చన, ఆకుపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ఉభయదాతలుగా గొల్లమందల వేణుగోపాల రామక్రిష్ణ సతీమణి శ్రీదేవి కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కోరిన కోర్కెలు తీర్చే అబయాంజనేయ స్వామి వారిని పలువురు భక్తులు ,భక్తి, శ్రద్దలతో స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆలయనిర్వాహకులు వివి.రమణ పలువురు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ రమణ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**బ్రహ్మంగారిమఠం, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**

స్థానిక వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాలలో మంగళవారం రోజురోజుకు పెరిగిపోతున్న నేర సంఘటనలు, వాటివలన జరిగే అనర్థాలపై కరస్పాండెంట్ డిఎల్.రవీంద్రారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్కేవల్లి ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సోమిరెడ్డిపల్లె గ్రామ సచివాలయం మహిళా సంరక్షరాలు విజయకుమారి నేతృత్వంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సమాంజలో చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రపంచ జ్ఞాన సంపాదనపై మీ లక్ష్యం ఉంచాలని, సరైన మార్గంలో పయనించి చట్టాలకు లోబడి తమ కార్యాచరణను రూపొందించుకుని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని తెలిపారు. అలాగే ఐపీసీ సెక్షన్‌ల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, అధ్యాపకులు ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ స్వప్న, శారద, కుమారి, తులసి, జగన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి శంకరన్



**బద్వేలు అర్బన్ , అక్టోబర్ 22 ప్రభాతవార్త:**

బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి ఎస్.ఆర్.శంకరన్ అని బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్ కొనియాడారు. మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో శంకరన్ 90వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు పలు దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బలహీనవర్గాల కోసం శ్రమించడంతోపాటు వారి అభివృద్ధికై పెళ్లిని సైతం త్యాగం చేసిన గొప్పవ్యక్తి శంకరన్ అన్నారు. వారి అభివృద్దే తన ఆదర్శంగా జీవించి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారన్నారు. అలాంటి వ్యక్తుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించుకోవడంతోపాటు వారి మార్గాలలో నడిచి పలువురికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర కో ఆర్డి ఆర్డినేటర్ పిచ్చయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కేశవయ్య, సీనియర్ దళిత నాయకులు చంద్రశేఖర్, జర్నలిస్ట్‌ప్రతినిధి రాజశేఖర్, ఓఎస్వి. ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిపథ్, అగ్నివీర్‌లపై విద్యార్థులకు అవగాహన

**బద్వేలు అర్బన్ , అక్టోబర్ 22 ప్రభాతవార్త:**

పట్టణంలోని రాచపూడి నాగభూషణం డిగ్రీ మరియు పీజీ కళాశాల విద్యార్థులకు అగ్నిపథ్, అగ్నివీర్‌లపై సీపీఆర్ఎల్ సందీప్ విచ్చేశారు. స్థానిక నాగభూషణం కళ్యాణమండపంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశంలోని 17 నుంచి 21 సంవత్సరాల వయసు ఉన్న యువత ఆ ప్రమాణాలను తర్వాత 23 సంవత్సరాల వరకు వయో పరిమితిని పొడిగించారన్నారు. ఈ పథకం రిక్రూట్ అయిన యువతను అగ్నివీర్స్‌గా పేర్కొంటారని, అర్హతలను బటి ఆర్మీ, వైమానిక దళం, నేవిలలో పనిచేయవచ్చాన్నారు. ప్రతి ఏడాది వేతనాలను పెంచుతుంటారన్నారు. దీంతో పాటు వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సీఆర్‌పీఎల్ సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



## కాలువలో పూడికతీత పనుల పరిశీలన



**కడప కార్పొరేషన్, అక్టోబరు 22, ప్రభాతవార్త:**

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండంతో కడప నగరంలో వర్షాలు కురుస్తుండడంతో ఎమ్మెల్యే మాధవిరెడ్డి ఆదేశాల మేరకు కడప నగరంలోని నకాస్ కబరస్తా డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగించడం జరిగిందని టీడీపీ నాయకులు అబ్దుల్లా పేర్కొన్నారు. మంగళవారం కడప నగరంలోని నకాష్‌వీధిలో వర్షపు నీరు, డ్రైనేజీ నీరు వెళ్లేందుకు మురికి కాలువలు పూడిక తొలగిస్తున్న పనులను కార్పొరేషన్ అధికారులతో కలిసి పరిశీలించినట్లు టీడీపీ నాయకులు అబ్దుల్లా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవిరెడ్డి ఆదేశానుసారంగా కడపలో గత కొద్ది రోజులుగా తుపాను వలన నకాష్‌లోని కబరస్తాకు పోయే ప్రజలకు డ్రైనేజీలో చెత్తా చెదారం పేరుకుపోయినందున కార్పొరేషన్ సిబ్బందితో తీసివేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమయంలో కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ నేత శివకొండారెడ్డిని పరామర్శించిన బీజేపీ నేత బాలకృష్ణ



**కడప కార్పొరేషన్, అక్టోబరు 22, ప్రభాతవార్త:**

టీడీపీ కడప నగర అధ్యక్షులు శివకొండారెడ్డిపై చిన్నచౌకు పీఎస్‌కు కూతవేటు దూరంలో మారణాయుధాలతో దుండగులు దాడి చేయడం హేయమైన చర్య అని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఎం.బాలకృష్ణ యాదవ్ అన్నారు. రాజకీయ పార్టీలలో ఇలాంటి సంస్కృతి మంచిది కాదు. ఈ ఘాతుకానికి పాల్పడ్డ దుండగులను గుర్తించి పోలీసు వవారు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొండారెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణారెడ్డి, సీనియర్ తెదేపా నాయకులు కట్టా రమేష్ పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవు

**సిద్దవటం, అక్టోబరు 22, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన సిద్దవటం పోలీసు స్టేషన్‌లో మండల ఎస్సై చిరంజీవి మంగళవారం మాట్లాడుతూ మండల పరిధిలో ఇసుక అక్రమ రవాణా, ఎర్రచందనం, జూదం, మత్తు పదార్థాలు, మట్కా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మండల పరిధిలో పెన్నా పరివాహ పల్లె ప్రాంతాలలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేసి రాత్రివేళల్లో ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నామన్నారు. అక్రమ రవాణాకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## రీ సర్వేలో వచ్చిన భూ సమస్యలు పరిష్కారం కోసమే గ్రామసభ

**సిద్దవటం, అక్టోబరు 22, ప్రభాతవార్త:**

మండలంలోని ఉప్పరపల్లె వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ కేంద్రంలో మంగళవారం రీ సర్వేలో తలెత్తిన భూ సమస్యల పరిష్కార మార్గంగా గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిద్దవటం మండల తహసీల్దారు మురాద్‌షావలీ మాట్లాడుతూ సిద్దవటం మండలంలో 18 రెవెన్యూ గ్రామాల్లో నాలుగు గ్రామాలు అయిన ఎస్.రాజంపేట, మందపల్లె, జంగాలపల్లె, శాఖరాజుపల్లె రెవెన్యూ గ్రామాల్లో గత ప్రభుత్వంలో రీ సర్వేలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ నాలుగు గ్రామాల్లో రీ సర్వేలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామసభలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సర్వేయర్ ఇమ్మానియేల్ మాట్లాడుతూ పట్టాదారుని పేరు, జాయింట్ ఎల్‌పీఎం, ఏరియా విస్తీర్ణం, భాగ పరిష్కారాలు వంటి సమస్యలను పరిష్కార మార్గం చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో శివశంకర్, పంచాయతీ సెక్రటరీ సంధ్య, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## మెనూ నాణ్యత లోపం ఉంటే చర్యలు తప్పవు

**సిద్దవటం, అక్టోబరు 22, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత లోపం లేకుండా చూడాలని వంట ఏజెన్సీలకు మండల విద్యాశాఖ ఇన్‌ఛార్జి విలియం రాజు తెలిపారు. స్కూలు అధ్యాపకులు ప్రతి రోజు మెనూ తప్పకుండా తనిఖీ చేసి నాణ్యత చూడాలని విద్యార్థుల పర్యవేక్షణలో భాగంగా ప్రతి రోజు స్కూలుకు వచ్చే విధంగా టీచర్లు కృషి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ సమావేశాల్లో వారి పిల్లల ప్రోగ్రెస్ రిపోర్టు చూపించాలని సమయపాలన దిశగా ఉపాధ్యాయులు విధులకు హాజరుకావాలని తెలిపారు.

## పీఎం కిసాన్ ప్రతి రైతు నమోదు చేసుకోవాలి

**సిద్దవటం, అక్టోబరు 22, ప్రభాతవార్త:**

సిద్దవటం మండలం బొగ్గిడివారిపల్లి, రైతు సేవా కేంద్రం పరిధిలోని నేకనాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయశాఖాధికారి ఎ.నాగేశ్వరరావు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభాకర్‌రావు, తిప్పారెడ్డి, సుబ్బారెడ్డి వరి పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్ల తెగులు, పంపడ తెగులు నివారణకు క్లోరోఫైరిపాస్ అనే మందును ఒక లీటరు నీటికి 2 ఎంఎల్ చొప్పున వాడాలని రైతులకు తెలిపారు. బీడు భూములుగా పెట్టకుండా రైతులు సీజన్ బట్టి పంటలు సాగు చేసుకోవాలన్నారు. ప్రధానమంత్రి సన్మాన్ నిధి మండల పరిధిలో ఉన్న రైతులు నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి శైలజ, రైతు సేవా కేంద్రం సహాకులు సందీప్, గ్రామ సర్పంచ్ ఈశ్వర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

### ఆంధ్ర విద్యార్థి సంఘం నియోజకవర్గ కన్వీనర్‌గా ప్రహ్లాద్ నియామకం

**బద్వేలు రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**

ఆంధ్ర విద్యార్థి సంఘం నియోజకవర్గ కన్వీనర్‌గా ప్రహ్లాద్ నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అశోక్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రహ్లాద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియోజకవర్గ కన్వీనర్‌గా తనను నియమించి ఆంధ్ర విద్యాఇర్థ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అశోక్‌రెడ్డికి, ఇందుకు సహకరించిన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తురకా ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్‌రెడ్డిలకు తన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బద్వేలు నియోజకవర్గంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానన్నారు. ఈ సందర్భంగా ప్రహ్లాద్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇతర రాష్ట్రాలలో ఎఫ్ఐఆర్ నమోదైనా హైకోర్టు, సెషన్స్ కోర్టులు పరిమిత ముందస్తు బెయిల్ జారీ చేయవచ్చు

**(సుప్రీం కోర్టు స్పష్టీకరణ)**

**బద్వేలు లీగల్, అక్టోబరు 22 ప్రభాతవార్త :**

ఇతర రాష్ట్రాలలో ఎఫ్ఐఆర్ నమోదైనా హైకోర్టు, సెషన్స్ కోర్టులు పరిమిత ముందస్తు బెయిల్ మంజూరు చేయవచ్చునని సుప్రీం కోర్టు ఓ కేసులో స్పష్టం చేసింది (ప్రియ ఇండోరియా ఎదిరి స్టేట్ ఆఫ్ కర్ణాటక సైటేషన్ ఎస్ఎల్‌పి (సిఆర్ఎల్) నెం.011423-011426/2023) వ్యక్తులు జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛా హక్కులను దృష్టిలో ఉంచుకుని క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సిఆర్‌పిసి) సెక్షన్-438 మేర పరిమిత ముందస్తు బెయిల్‌ను ఇవ్వవచ్చునని వ్యాఖ్యానించింది. ట్రాన్సిట్ బెయిల్ దుర్వినియోగం కాకుండా కొన్ని మార్గదర్శకాలను సహితము జారీ చేసింది.

## నిబంధనల ప్రకారమే టపాసాలు విక్రయించాలి

**సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్**



మైదానాన్ని పరిశీలిస్తున్న సబ్‌కలెక్టరేట్

**మదనపల్లె, అక్టోబర్ 22 ప్రభాతవార్త :**

ప్రభుత్వ నిబంధనల ప్రకారమే టపాసాలు విక్రయించాలని సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ తెలిపారు. మంగళవారం టపాసాలు విక్రయించే మైదానాలను సబ్‌కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ వ్యాపారస్తులతో మాట్లాడుతూ నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్స్‌లు రద్దు చేయడం జరుగుతుందన్నారు. దుకాణాల ఏర్పాట్లులో భద్రతకే ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రతి దుకాణానికి మూడు మీటర్లు ఉండాలన్నారు. ఫైర్ సెఫ్టీ చర్యలు తీసుకోవాలని, ప్రతి దుకాణం వద్ద నీరు, ఇసుక నింపిన బకెట్లు ఉండాలన్నారు. ఫైర్, పోలీస్, విద్యుత్, మున్సిపాలిటి తదితర అధికారులు సమన్వయంతో పనిచేసి టపాసుల దుకాణదారులకు పలు సూచనలు ఇవ్వాలన్నారు. పట్టణంలోని మిషన్‌కాంపౌండ్, బిటి కళాశాల, టిప్పుసుల్తాన్ మైదానాల్లో టపాసుల విక్రయానికి అనుకూలంగా ఉంటాయని వ్యాపారస్తులు చెప్పారు. ఈకార్యక్రమంలో అగ్నిమాపక అధికార శంకరప్ప, సిఐలు రామచంద్ర, చాంద్‌బాషా, కళా వెంకటరమణ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## పట్టణ సుందరీకరణకు వెచ్చించిన నిధులు ఘనం

**పులివెందుల రూరల్, అక్టోబరు 22, ప్రభాతవార్త ః**

పులివెందుల పట్టణాన్ని మరో సింగపూర్ సిటీమోడల్‌టౌన్‌గా తీర్చిదిద్దే ప్రణాళికలు లేని క్రమంలో గత ప్రభుత్వ పాలకులు, అధికారులు తీసుకున్న చర్యల కారణంగానే నేడు పులివెందుల మున్సిపాలిటీలో నిధుల కొరత సాగుతోందని, పులివెందుల మున్సిపాలిటీకి అధిక మొత్తంలో నిధులు ఖర్చు చేసినప్పటికీ వాటి ఫలాలు మాత్రం శూన్యమని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, బీజేపీ నాయకుడు వంగల శశిభూషణ్‌రెడ్డిలు అన్నారు. ఇటీవల కాలంలో వీధిదీపాల నిర్వహణలో మున్సిపల్ అధికారులు తీసుకున్న చర్యల పట్ల ప్రజల నుండి నిరసన వ్యక్తం అవుతున్న నేపథ్యంలో మున్సిపల్ అధికారులను మున్సిపల్ కార్యాలయంలో కూటమి నేతలు మంగళవారం వివరణ అడిగే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ పట్టణంలో రూ.650కోట్లతో సుందరీకరణ పనులు చేపట్టినప్పటికీ ప్రణాళికలు లేని కార్యక్రమాలతో నేడు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి వీధిదీపాలు వెలుగులకు నోచుకోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనేక ప్రాంతాల్లో దొంగతనాలు అధికం అయ్యాయన్నారు. అనుభవంలేని కోడిరమణ లాంటి కాంట్రాక్టర్లచే అభివృద్ధి పనులు నిర్వహించి వాటిలో నాణ్యత లేని కారణంగా ప్రారంభంలోనే శిథిలావస్థకు చేరుకున్నాయని, గత ప్రభుత్వ పాలకుల కారణంగా నేడు మున్సిపాలిటీ రూ.27కోట్ల విద్యుత్ బకాయిలతో అవస్థలు పడుతున్నారన్నారు. కేవలం అవగాహన లోపంతోనే మన ఆలోచన నిర్ణయాలతో గత ప్రభుత్వంలోని పాలకవర్గం, అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఉత్పన్నమవుతున్నాయని, త్వరితగతిన సమస్యలను పరిష్కరించకపోతే అధికారపక్షమైనప్పటికీ కూటమి నేతలు అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నేతలు, తదితరులు పాల్గొన్నారు.


## శివశంకర్‌రెడ్డి భౌతికకాయానికి నివాళి

**పులివెందుల రూరల్, అక్టోబరు 22, ప్రభాతవార్త ః**



వేముల మండలం భూమయ్యగారిపల్లె గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సీపీ కార్యకర్త శివశంకర్‌రెడ్డి ఆకస్మికంగా మరణించారు. ఈయన భౌతిక కాయాన్ని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.


వార్త



రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

| అన్నమయ్య జిల్లా | కడప జిల్లా |
| --- | --- |
| రామాపురం, | మైలవరం, |
| పుల్లంపేట, | కమలాపురం, |
| రాయచోటి అర్బన్, | మైదుకూరు రూరల్, |
| రాయచోటి రూరల్, | కలసపాడు, |
| బి.కొత్తకోట, | పోరుమామిళ్ల, |
| పి.టిఎం., | జమ్మలమడుగు రూరల్ |
| వాయల్పాడు, | |
| కలకడ | |

మీ పూర్తి బయోడేటాతో
24వ తేది గురువారం క్రింది చిరునామాలో సంప్రదించగలరు

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.

సెల్ నెం. 9848787289, 8919566086